

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 14, నవంబర్ 2026 16 పేజీలు

గల్లీ నుంచి ఢిల్లీ వరకు వరుణ్ విజయ ప్రస్థానం



5లో

అరవై ఏళ్లకు అంజన్న నిజరూప దర్శనం!!

మల్యాల, ప్రభాతవార్త: ఉత్తర తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 15 నుండి 20 వరకు అద్భుతమైన ఘట్టం ఆవిష్కృతం కానుంది, కొలిచే భక్తులకు కొంగు బంగారం, కోరిన వరాలు ఇచ్చే కొండగట్టు ఆంజనేయ స్వామి వారి దర్శనానికి నాలుగు రాష్ట్రాలతో పాటు వేల సంఖ్యలో హనుమాన్ దీక్ష పరులు, సామాన్య భక్తులతో పాటు ముఖ్యమంత్రుల వరకు, ఎందరో ఉన్నతాధికారులు స్వామివారి సన్నిధిలో తమ మొక్కులు తీర్చుకుంటారు,



- కొండగట్టు అంజన్న క్షేత్రంలో అతిపెద్ద ఆధ్యాత్మిక ఘట్టం..!
- 15 నుండి కొండగట్టులో చందనోత్సవాలు
- అరవై ఏళ్ల తర్వాత స్వామి వారి చందనం తొలగింపు ఘట్టం
- 21 నుండి భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం భాగ్యం!

చూద్దాం రారండి



2లో

విద్యుత్ వెలుగుల విప్లవం..

6,886 మెగావాట్ల దిశగా ఎన్టీపీసీ రామగుండం

నేడు 49వ ఏట అడుగులు

ఎన్టీపీసీ, ప్రభాతవార్త: తెలంగాణ విద్యుత్ రంగానికి వెన్నెముకగా, పారిశ్రామిక ప్రగతికి చోదకశక్తిగా నిలుస్తున్న రామగుండం ఎన్టీపీసీ మరో కీలక మైలురాయిని అధిగమించనుంది. 1978 నవంబరు 14న అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్ శంకుస్థాపన చేసిన ఈ మహా విద్యుత్ ప్రాజెక్టు ఈ నెల 14తో 48 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని 49వ సంవత్సరంలోకి అడుగు పెట్టనుంది. నాలుగు దశాబ్దాలుగా విద్యుత్ ఉత్పత్తిలో అంచెలంచెలుగా ఎదుగుతూ, సంప్రదాయ విద్యుత్‌తో పాటు సౌర విద్యుత్, ఇంధన నిల్వ, పర్యావరణ పరిరక్షణ రంగాల్లోనూ తనదైన ముద్ర వేస్తోంది.

వాల్కొండ గోదావరి ఒడిలో వెలుగుల త్రికూటాలయం..



2లో

తొలి ఏకాదశి నుంచి అఖండ జ్యోతి ఆలయ సేవలో మాజీ సర్పంచ్ లక్ష్మీ

- కార్తీక పౌర్ణమి శోభకు ఆలయం ముస్తాబు
- 25 ఏళ్లుగా అంగరంగ వైభవంగా లక్ష దీపోత్సవం..
- శాతవాహనుల కాలం నాటి చారిత్రక రామాలయానికి ప్రత్యేక గుర్తింపు

మల్లాపూర్ ప్రభాతవార్త: గోదావరి నది పవిత్ర జలాల చెంత.. ప్రకృతి రమణీయత నడుమ.. ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతూ భక్తుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న చారిత్రక పుణ్యక్షేత్రం వాల్గొండ త్రికూటాలయం రామాలయం. శాత వాహనుల కాలం నాటి చారిత్రక నేపథ్యం కలిగిన ఈ పురాతన ఆలయం ఎన్నో విశిష్టతలకు నిలయంగా నిలుస్తోంది. ఆలయానికి ఎదురుగా గోదావరి నది పరవళ్లు తొక్కుతూ ప్రవహించడం, ఉత్తర ద్వార ముఖంగా ఆలయం కొలువుదీరడం ఈ క్షేత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కార్తీక మాసం వచ్చిందంటే చాలు.. ఆలయం దీపకాంతులతో వెలిగిపోతూ భక్తిభావాన్ని నింపుతుంది.

దీక్షా దివస్ సభకు భారీ ఏర్పాట్లు..



సభాస్థలి, పార్కింగ్ ప్రాంతాలను నేతలతో కలిసి పరిశీలించిన గంగుల కమలాకర్... ఈ నెల 29న భారీ బహిరంగ సభ. ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరు.

కరీంనగర్, ప్రభాతవార్త ప్రతినిధి : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకత్వం సన్నాహాలు ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా అలుగునూర్‌లో సభ నిర్వహించనున్న ప్రాంతాన్ని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరాదాసు లక్ష్మణ రావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మానకొండూర్ మాజీ జడ్పీటీసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, కొత్తపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్,పలువురు బిఆర్ ఎస్ నాయకుల తో కలిసి సభాస్థలి పరిసరాల్లో పర్యటించారు.

3లో

విద్యుత్ వెలుగుల విప్లవం..

6,886 మెగావాట్ల దిశగా ఎన్టీపీసీ రామగుండం

నేడు 49వ ఏట అడుగులు విద్యుత్ ఉత్పత్తిలో....



ఎన్టీపీసీ, ప్రభాతవార్త: తెలంగాణ విద్యుత్ రంగానికి వెన్నెముకగా, పారిశ్రామిక ప్రగతికి చోదకశక్తిగా నిలుస్తున్న రామగుండం ఎన్టీపీసీ మరో కీలక మైలురాయిని అధిగమించనుంది. 1978 నవంబరు 14న అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్ శంకుస్థాపన చేసిన ఈ మహా విద్యుత్ ప్రాజెక్టు ఈ నెల 14తో 48 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని 49వ సంవత్సరంలోకి అడుగుపెట్టనుంది. నాలుగు దశాబ్దాలుగా విద్యుత్ ఉత్పత్తిలో అంచెలంచెలుగా ఎదుగుతూ, సంప్రదాయ విద్యుత్‌తో పాటు సౌర విద్యుత్, ఇంధన నిల్వ, పర్యావరణ పరిరక్షణ రంగాల్లోనూ తనదైన ముద్ర వేస్తోంది.

2,600 మెగావాట్ల నుంచి 4,486 మెగావాట్లకు..

1983 నవంబరు 26న తొలి 200 మెగావాట్ల యూనిట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించిన ఎన్టీపీసీ రామగుండం, అనంతరం ఏడు యూనిట్లతో 2,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ సామర్థ్యాన్ని సాధించింది. తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు ద్వారా మరో కీలక అడుగు వేసింది. తొలి దశలో 800 మెగావాట్ల సామర్థం కలిగిన రెండు యూనిట్ల నిర్మాణాన్ని పూర్తి చేయగా, రెండో దశలో మరో మూడు 800 మెగావాట్ల యూనిట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం థర్మల్, సౌర విద్యుత్ కలిపి మొత్తం 4,486 మెగావాట్ల సామర్థంతో దేశంలోని ప్రముఖ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో ఒకటిగా నిలుస్తోంది. రెండో దశ పూర్తయితే ఈ సామర్థం 6,886 మెగావాట్లకు చేరనుంది.

స్వచ్ఛ ఇంధనం.. భవిష్యత్ విద్యుత్‌కు బాటలు..

సంప్రదాయ విద్యుత్‌తో పాటు పునరుత్పాదక ఇంధన రంగంపైనా ఎన్టీపీసీ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా 130 మెగావాట్ల గ్రౌండ్ మౌంటెడ్ సోలార్ ప్లాంట్, 156 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. దీంతో మొత్తం 286 మెగావాట్ల సౌర విద్యుత్ సామర్థ్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 2026 జూన్ 13న 100 మెగావాట్ అవర్ సామర్థం కలిగిన బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌కు శంకుస్థాపన చేసింది. ఇది విద్యుత్ నిల్వ, అవసరమైన సమయంలో సరఫరా వంటి అంశాల్లో కీలకంగా మారనుంది.

భద్రత, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట..

పారిశ్రామిక భద్రతలోనూ ఎన్టీపీసీ రామగుండం ప్రత్యేక గుర్తింపు సాధిస్తోంది. 23వ అంతర్జాతీయ భద్రతా సదస్సు 2026లో సేఫ్టీ ఇన్నోవేషన్ అవార్డును అందుకుంది. ఐఈఐఎస్ క్యూఎఫ్ రిజర్వాయర్‌లో సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు చేయడం మరో విశేషం. ఎం.జి.ఆర్. రైల్వే మార్గంలో ఎస్‌అండ్‌టీ ఇంటర్‌లాక్డ్ లెవల్ క్రాసింగ్‌లను ప్రారంభించి రవాణా భద్రతకు ప్రాధాన్యమిచ్చింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వంద శాతం బూడిద వినియోగాన్ని సాధించడం విశేషం. సెనోస్పియర్ సేకరణ, విక్రయాలను ప్రారంభించడంతో పాటు సిమెంట్ రహిత ప్లెయాష్ ఆధారిత జియోపాలిమర్ రహదారిని నిర్మించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం2026 సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఎన్టీపీసీ రామగుండం, ధన్వంతరి ఆసుపత్రిని సత్కరించింది.

సామాజిక సేవలోనూ ముందంజ...

కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా రూ.43.5 లక్షల విలువైన రెండు అంబులెన్సులను గోదావరిఖని, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రులకు అందించి ప్రజారోగ్యానికి తోడ్పాటునందించింది. పారిశ్రామిక క్యాంటీన్‌ను ప్రారంభించి కార్మికుల సౌకర్యాలకు ప్రాధాన్యమిచ్చింది. హిందీ అమలులో ఉత్కృష్ట కార్యకారణ హేతు ప్రశంసాపత్రాన్ని అందుకోవడం సంస్థకు మరో గుర్తింపు.

కార్మికుల శ్రమే విజయాలకు పునాది...

48 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్టీపీసీ రామగుండం సాధించిన ప్రతి విజయం వెనుక ఉద్యోగులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, కాంట్రాక్టు కార్మికుల నిరంతర శ్రమ, అంకితభావం దాగి ఉన్నాయి. వారి సమష్టి కృషితోనే సంస్థ నేడు దేశ విద్యుత్ రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. రాబోయే రోజుల్లో రెండో దశ ప్రాజెక్టు పూర్తయితే 6,886 మెగావాట్ల సామర్థంతో రామగుండం ఎన్టీపీసీ దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో ఒకటిగా మరింత కీలక పాత్ర పోషించనుంది. 48 ఏళ్ల ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంటూ 49వ వసంతంలోకి అడుగుపెడుతున్న ఎన్టీపీసీ రామగుండం ప్రగతి ప్రస్థానం భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లను చేరుకోవాలని ఆకాంక్షిద్దాం.

దీక్షా దివస్ సభకు భారీ ఏర్పాట్లు..

సభాస్థలి, పార్కింగ్ ప్రాంతాలను నేతలతో కలిసి పరిశీలించిన గంగుల కమలాకర్... ఈ నెల 29న భారీ బహిరంగ సభ. ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరు.

కరీంనగర్, ప్రభాతవార్త ప్రతినిధి : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకత్వం సన్నాహాలు ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా అలుగునూర్‌లో సభ నిర్వహించనున్న ప్రాంతాన్ని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరాదాసు లక్ష్మణ రావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మానకొండూర్ మాజీ జడ్పిటీసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, కొత్తపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్,పలువురు బిఆర్ ఎస్ నాయకుల తో కలిసి సభాస్థలి పరిసరాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా సభ నిర్వహణకు అనువైన ప్రాంతం, వేదిక ఏర్పాటు, సభకు హాజరయ్యే నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ముఖ్యంగా సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో వాహనాల పార్కింగ్‌కు అనువైన స్థలాలను పరిశీలించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ ప్రాంతాల ఎంపిక, సభా ప్రాంగణానికి వచ్చే మార్గాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై నాయకులు సమాలోచనలు జరిపారు.సభా వేదిక ఎక్కడ ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది? పార్కింగ్‌ను ఏ ప్రాంతంలో ఏర్పాటు చేయాలి? సభకు వచ్చే వాహనాల రాకపోకలను ఎలా క్రమబద్ధీకరించాలి? అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ నేతలు చర్చించారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముందస్తుగానే ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు అవసరమైన అంశాలపై దృష్టి సారించారు.కేటీఆర్ రాకతో రాజకీయ ప్రాధాన్యతఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దీంతో అలుగునూర్‌లో నిర్వహించనున్న ఈ సభకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో సభా ప్రాంగణం ఎంపిక మొదలుకొని పార్కింగ్, ఇతర ఏర్పాట్ల వరకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు పార్టీ ముఖ్య నాయకులు సమాయత్తమవుతున్నారు.దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను ముందుకు తీసుకెళ్లే దిశగా గంగుల కమలాకర్ నేతృత్వంలో నాయకులు సభాస్థలిని పరిశీలించారు.





సెయింట్ క్లేర్‌లో బాలల సంబరాలు..

విద్యార్థుల ప్రతిభకు పట్టాభిషేకం!

ఎన్టీపీసీ ,ప్రభాతవార్త: ఎన్‌టీపీసీ జ్యోతినగర్‌లోని సెయింట్ క్లేర్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వేషధారణ, ఆహార ప్రదర్శన, రంగవల్లులు, నాటికలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు తమ సృజనాత్మకత, కళా నైపుణ్యాలతో అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని విచారణ గురువులు ఫాదర్ నవీన్ హాజరై విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ ఎ. డొమినిక్ మాట్లాడుతూ విద్యతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవాభావం అలవర్చుకోవాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



అరవై ఏళ్లకు అంజన్న నిజరూప దర్శనం!!

చూద్దాం రారండి,,,,,,

కొండగట్టు అంజన్న క్షేత్రంలో అతిపెద్ద ఆధ్యాత్మిక ఘట్టం,,!

15 నుండి కొండగట్టులో చందనోత్సవాలు

అరవై ఏళ్ల తర్వాత స్వామి వారి చందనం తొలగింపు ఘట్టం

21 నుండి భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం భాగ్యం!

మల్యాల, ప్రభాతవార్త; ఉత్తర తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 15 నుండి 20 వరకు అద్భుతమైన ఘట్టం ఆవిష్కృతం కానుంది, కొలిచే భక్తులకు కొంగుబంగారం, కోరిన వరాలు ఇచ్చే కొండగట్టు ఆంజనేయ స్వామి వారి దర్శనానికి నాలుగు రాష్ట్రాలతో పాటు వేల సంఖ్యలో హనుమాన్ దీక్ష పరులు, సామాన్య భక్తులతో పాటు ముఖ్యమంత్రుల వరకు, ఎందరో ఉన్నతాధికారులు స్వామివారి సన్నిధిలో తమ మొక్కులు తీర్చుకుంటారు, ఎక్కడ లేని విధంగా కొండగట్టు అంజన్న మూలవిరాట్ అటు ఆంజనేయుడు ఇటు నరసింహస్వామి ద్వి ముఖాలతో స్వయంభు వెలిసి మహిమాన్విత శక్తి తో ఇక్కడి ఆంజనేయస్వామి ప్రత్యేకత, అయితే ఈ ఆలయంలో శ్రీ స్వామివారి మూల విరాట్ కు 60 ఏళ్ల నుండి ప్రతి శని, మంగళవారాలలో సింధూరం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది, దీంతో శ్రీ స్వామివారి అసలు రూపం కనిపించకుండా చందనం మందం గా మారిన సందర్భంగా ఆరు దశాబ్దాల తర్వాత చందా నోత్పాదన మహోత్సవాన్ని (సింధూరం తొలగింపు) ఆలయ అధికారులు చేపట్టారు, ఇందుకు ఈనెల 16 సాయంత్రం నుండి ఉత్సవాల అంకురార్పణ 20 వరకు చందనోత్సవ, మహా సంప్రోక్షణ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు, 60 ఏళ్ల తర్వాత స్వామివారి పై కప్పబడి ఉన్న సింధూరాన్ని తొలగించే క్రతువును శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి లు ఇద్దరూ, వేద పండితులు, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహించనున్నారు, చందనోత్సవ తొలగింపు సందర్భంగా వాహన పూజల మినహా ఆలయంలో స్వామివారి దర్శనాలు నిలిపివేస్తారు, అయితే గర్భాలయంలో శ్రీ స్వామివారి దర్శనం ఉండనందున, భక్తులకు కలపతో తయారు చేయబడిన శ్రీ స్వామివారి ఉత్సవ మూర్తిని బాలలయం లో ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఉత్సవమూర్తి చందనం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ అధికారులు పేర్కొన్నారు, ఇదిలా ఉండగా, ఐదు రోజుల చందనోత్సవం లో భాగంగా శాస్త్రోక్తకంగా సింధూరంను తొలగించి, మహా సంప్రోక్షణ జరిపిన అనంతరం సముద్రం జలాలతో పాటు పవిత్ర జలాలైనా కృష్ణ, గంగా, కావేరి, గోదావరి, తుంగభద్ర నది జలలతో అభిషేకాలు నిర్వహించి ఈనెల 21 నుండి 40 రోజుల వరకు శ్రీ స్వామివారి నిజరూప దర్శన భాగ్యం భక్తులకు కల్పిస్తారు, 60 ఏళ్ల క్రితం శ్రీ స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఇది రెండో అవకాశం కాగా, అప్పుడు చూడని భక్తులకు శ్రీ స్వామివారి నిజరూప దివ్య దర్శనం కలగడం మహాభాగ్యంగా భావిస్తున్నారు, ఈ సందర్భంగా వేల సంఖ్యలో శ్రీ స్వామివారిని నిజరూపాన్ని దర్శించుకోవడం మహాభాగ్యంగా భావించి తరలివచ్చే అవకాశాలు ఉన్నందున, చందనోత్సవ కార్యక్రమాలకు హాజరుకావాలని ఇప్పటికే ఆలయ అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదలుకొని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు, అంతేకాకుండా చందనోత్సవ కార్యక్రమాల సందర్భంగా ఆలయంలో సుదర్శన చక్రాలు, ఆలయ గోపురం పై మరమ్మత్తులు, కళాశాల ప్రతిష్ట తోపాటు ఆలయ పరిసరాలు అన్నిటిని రంగులతో అలంకరిస్తున్నారు, ఉత్సవాలలో భాగంగా యాగశాలలో హోమాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు, ఇదిలా ఉండగా 60 ఏళ్ల తర్వాత వచ్చిన ఈ పుణ్య కార్యక్రమాన్ని తిలకించేందుకు శ్రీ స్వామివారి సన్నిధికి భారీ ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ఆలయ అధికారులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు,



ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి
కలెక్టర్లకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి అవసరమైన ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ఉద్దేశమని తెలిపారు. దేశంలోనే వినూత్నమైన ఈ పథకాన్ని నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక జిల్లాలో ప్రారంభిస్తారని, అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వస్తుందని వెల్లడించారు. నవంబర్ 14 నుంచి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, నవంబర్ 18న గ్రామాల్లో టాంటాం ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. నవంబర్ 19న గ్రామాలు, మండలాలు, డివిజన్లు, పట్టణ వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి కుటుంబాల వివరాలు సేకరించాలని ఆదేశించారు. కుటుంబ పెద్ద తమ కుటుంబానికి ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా ప్రతిపాదించవచ్చని వివరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ 18 నుంచి 59



సంవత్సరాల మధ్య వయస్సున్న కుటుంబ సంపాదన సభ్యుల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. వయస్సు నిర్ధారణకు ఆధార్‌లోని పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి పేరు, తండ్రి లేదా భర్త పేరు, లింగం, పుట్టిన తేదీ, ఆధార్, మొబైల్ నంబర్‌తోపాటు కుటుంబ సభ్యుల వివరాలు సేకరించాలన్నారు. నామినీల పేర్లు, సంబంధం, ఆధార్ వివరాలు, ఒకరి కంటే ఎక్కువ మంది ఉంటే వారికి కేటాయించే వాటాలను నమోదు చేయాలని, మైనర్ నామినీకి సంరక్షకుడి వివరాలు పొందుపరచాలని చెప్పారు. దరఖాస్తులపై దరఖాస్తుదారుడితోపాటు పరిశీలించిన అధికారి సంతకం తీసుకోవాలని, వాటిని డిజిటలైజ్ చేసి స్కాన్ ప్రతులను బీమా సంస్థకు పంపాలని, అసలు దరఖాస్తులను జిల్లా స్థాయిలో భద్రపరచాలని ఆదేశించారు. రాబోయే 15 నుంచి 20 రోజులపాటు యుద్ధ ప్రాతిపదికన వివరాల సేకరణ పూర్తి చేయాలని, నమోదు, డిజిటల్ రికార్డుల్లో తప్పులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. బీమా క్లెయిమ్‌ల పరిష్కారానికి గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి ఎంపీడీఓ, జిల్లా స్థాయి అధికారి, కలెక్టర్ లేదా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వరకు నిర్దేశిత విధానంలో దరఖాస్తులు చేరేలా చూడాలన్నారు. మున్సిపాలిటీల్లో వార్డు అధికారి, కమిషనర్, జిల్లా స్థాయి అధికారి ద్వారా, కార్పొరేషన్లలో వార్డు అధికారి, డిప్యూటీ కమిషనర్, కమిషనర్ స్థాయిలో క్లెయిమ్ ప్రక్రియ కొనసాగాలని వివరించారు. నామినీకి రూ.5 లక్షల బీమా మొత్తం అందేలా ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణా రావు..

జూలపల్లి,ప్రభాతవార్త: ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో జూలపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.జూలపల్లి మండలానికి చెందిన 406 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్ మంజూరు పత్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనస భ్యులు చింతకుంట విజయరమణా రావు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలు,మహిళలు,చేనేతగీత తదితర వృత్తిదారుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.గతంలో పింఛన్ల కోసం ఏళ్ల తరబడి నిరీక్షించి ఇబ్బందులు పడ్డ అక్కాచెల్లెళ్లకు,సోదరులకు ఈరోజు ఊరట కలిగిస్తూ పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 5,124 మందికి నూతన పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

జిల్లాలోనే సింహభాగం పెద్దపల్లికే!

పింఛన్ల పంపిణీ వివరాలను వెల్లడిస్తూ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా దాదాపు 11,000 పైచిలుకు నూతన పింఛన్లు రాగా, అందులో ఏకంగా 48 శాతం (5,124 పింఛన్లు) ఒక్క పెద్దపల్లి నియోజకవర్గానికే దక్కడం విశేషమన్నారు.అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి అర్హులైన పేదలకు న్యాయం చేయగలిగామని సంతృప్తి వ్యక్తం చేశారు.

తిరస్కరణకు గురైన వారికి తీపి కబురు..

నియోజకవర్గం నుంచి దాదాపు 6,000 పైచిలుకు దరఖాస్తులు రాగా,ఎంపీడీఓ,పంచాయతీ కార్యదర్శుల పరిశీలన అనంతరం థర్డ్ పార్టీ ఎంక్వైరీ ద్వారా 1,300 నుంచి 1,400 (దాదాపు 1015) దరఖాస్తులు రిజెక్ట్ అయ్యాయని వివరించారు.కారు ఉండటం,రైస్ మిల్లులు ఉండటం, 8 10 ఎకరాల భూమి ఉండటం లేదా కుటుంబంలో నౌకరీ ఉండటం వంటి కారణాల వల్ల ఇవి తిరస్కరణకు గురయ్యాయని తెలిపారు.అయితే,అర్హత ఉండి కూడా కేవలం 2 నుండి 3 శాతం మందికి చిన్న చిన్న సాంకేతిక కారణాలతో పింఛన్లు రాకుండా పోయాయని,అటువంటి వారిని ఏమాత్రం ఆందోళన చెందవద్దని కోరారు.మీ బిడ్డగా, మీ ఎమ్మెల్యేగా 100 పర్సెంట్ సర్వే చేసి,రీసర్వే ద్వారా ఆ లోపాలను సరిదిద్ది భవిష్యత్తులో పింఛన్ ఇప్పించే పూర్తి బాధ్యత నాదే అని పునరుద్ఘాటించారు.మంజూరు ప్రొసీడింగ్స్



పొందిన లబ్ధిదారులందరికీ రాబోయే నవంబర్ 19న (మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి) సాయంత్రం లోపు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో పింఛన్ సొమ్ము జమ అవుతుందని స్పష్టం చేశారు. గ్రామాల్లో పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు రాబోయే ఏప్రిల్ నెల నుంచి కొత్త ప్రక్రియ ప్రారంభించి, 34 నెలల వ్యవధిలో ప్రతి గ్రామంలో నూటికి నూరు శాతం అర్హులకు పింఛన్లు అందిస్తామని తెలిపారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేసిన అనంతరం, ప్రస్తుతం ఇస్తున్న రూ. 2,000/ పింఛన్ మొత్తాన్ని ప్రభుత్వం భవిష్యత్తులో మరింత పెంచి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భేష్: నియోజకవర్గానికి మొదటి విడతలో మంజూరైన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో (రూ. 5 లక్షల ఆర్థిక సాయం) దాదాపు 2,700 మంది పేద ప్రజలు ఇప్పటికే ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించి పూర్తి చేసుకుంటున్నారని, ఇచ్చిన మాట ప్రకారం పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పద్మజ,పంచాయతీ కార్యదర్శులు, మార్కెట్ చైర్మన్ కొమ్మ పోశాలు,సింగిల్ విండో చైర్మన్ లోక జలపతి రెడ్డి,డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచ్లు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,భారీ సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.



బావిలో పడి చిన్నారి మృతి

ముస్తాబాద్ ప్రభాత వార్త: బావిలో పడి చిన్నారి మృతి చెందిన సంఘటన ముస్తాబాద్ మండల కేంద్రములో చోటు చేసుకుంది.ఎస్సై కథనం ప్రకారం కొనరావుపేట మండలం బావుసాయి పేట గ్రామము గంగిరెద్దుల కులానికి చెందిన ముచ్చర్ల అమ్ములు అనే చిన్నారి గత కొంతకాలంగా తమ కుటుంబ సభ్యులతో ముస్తాబాద్ మండల కేంద్రములో నవజ్యోతి స్కూల్ సమీపములో గుడిసెలో నివాసముంటున్నారు.గురువారం ఉదయం అడుకోవటానికని బయలుదేరిన అమ్ములు సాయంత్రం వరకు కనబడపోయేసరికి తల్లితండ్రులు పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు.మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమములో శుక్రవారం ఉదయం ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గడ్డి కుమార్ యొక్క వ్యవసాయ బావిలో పడి శుక్రవారం ఉదయం శవమై తేలింది.ప్రమాదవశాత్తూ బావిలోపడినదని తండ్రి ఎల్లయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జ్యోతి తెలిపారు.



నేరాలు-దారుణాలు



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.. మరొకరికి గాయాలు

రేపు విదేశాలకు వెళ్లాల్సి ఉండగా మృత్యువాత....

పెగడపల్లి, ప్రభాతవార్త: మండలంలోని రాములపల్లి గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గొల్లపల్లి మండలం చందోలి గ్రామానికి చెందిన జెల్లా మహేందర్ (32) మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన జెల్లా శివ గాయపడ్డారు.వివరాల్లోకి వెళితే.. మహేందర్ తన ద్విచక్రవాహనంపై పెగడపల్లి నుంచి స్వగ్రామమైన చందోలికి వెళ్తుండగా రాములపల్లి శివారులోని కెనాల్ కల్వర్టు వద్ద ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మహేందర్ అక్కడికక్కడే మృతి చెందగా, శివకు గాయాలయ్యాయి. వెంటనే అతడిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా, మహేందర్ ఇటీవలే విదేశాల నుంచి స్వగ్రామానికి వచ్చాడు. తిరిగి విదేశాలకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుని, శనివారం బయలుదేరాల్సి ఉండగా ఇంతలోనే ప్రమాదం రూపంలో మృత్యువు కబళించింది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన మహేందర్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఈ ప్రమాదంపై పెగడపల్లి ఎస్సై కె. కుమారస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య...

జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త; కడుపులో అల్సర్ నొప్పి బాధ భరించలేక పురుగుల మందు తాగి పుల్లూరి శ్యాంమూర్తి (34)అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణంలోని 16వ వార్డు జై భీమ్ కాలనీకి చెందిన పుల్లూరి శ్యామ్ మూర్తి ఈనెల 10న ఉదయం 9 గంటలకు పనికి వెళ్లి తిరిగి సాయంత్రం 6:30 గంటలకు ఇంటికి వచ్చాడనీ ఇంటి బయట కూర్చుని తల్లిని పిలిచి తాను గడ్డి మందు తాగినట్టు చెప్పి తాగిన డబ్బాని చూపించాడు.వెంటనే కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం మళ్లీ ఎంజీఎం ఆస్పత్రి నుండి బాల సముద్రంలోని ఓజస్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు తల్లి పుల్లూరి రాధమ్మ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట సీఐ సుదగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు.

జీవితంపై విరక్తితో ఉరి వేసుకొని సింగరేణి కార్మికుడు మృతి

రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన సల్పాల తిరుపతి (33) సింగరేణి కార్మికుడు జీవితంపై విరక్తితో శుక్రవారం ఈత చెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడు. మృతుడు తిరుపతి రామగుండం ఆర్ జీ వన్ డివిజన్ 11 వ గనిలో బదిలీ వర్కర్ గా విధులు నిర్వహించేవాడు. గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ, విధులకు గైర్హాజరు అవుతున్నాడు. ఈ నేపథ్యంలో అనారోగ్యంతో బాధపడుతూ, జీవితం పై విరక్తి చెంది రత్నాపూర్ గ్రామ ఎల్లమ్మ గుడి వద్ద గల ఈత వనంలో ఈత చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామగిరి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



గడి బురుజు భూమిపై విధించిన వీఎల్టీని తక్షణమే రద్దు చేయాలి

కోరుట్ల మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని చారిత్రక ప్రాధాన్యత కలిగిన గడి బురుజు భూమిపై మున్సిపాలిటీ విధించిన వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లతో కలిసి కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత, మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్రలకు వినతిపత్రం అంద



జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ గడి బురుజు భూమి పట్టణానికి సంబంధించిన విలువైన ప్రజా ఆస్తి అని, చారిత్రకంగా, ప్రజాపరంగా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని తెలిపారు. అటువంటి భూమిపై వీఎల్టీ విధించడం వల్ల ప్రజల్లో ఆందోళనలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. గడి బురుజు భూమిని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పరిరక్షించాల్సిన అవసరం ఉందని, ఆ భూమిపై విధించిన వీఎల్టీని తక్షణమే రద్దు చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు.. ప్రజా ఆస్తులను కాపాడటంతో పాటు ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని అధికారులు తక్షణమే స్పందించాలని ఎమ్మెల్యే సంజయ్ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు..

రైసింగ్ స్కూల్ విద్యార్థుల ప్రభుత్వ కార్యాలయాల సందర్శన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని రథాల వంపు లో గల రైసింగ్ స్కూల్ విద్యార్థులు స్థానిక పోలీస్ స్టేషన్, తపాలాకార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, బ్యాంక్, రైల్వేస్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లోని అధికారులు వారికి వారి విధుల గురించి వివరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కుడేల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తులో మీరు కూడా ఐపీస్, ఐఏఎస్ మరియు వైద్యులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పాఠశాల లో నేర్చుకునే విద్యనే కాకుండా పరిసరాల అవగాహన కూడా ఉండాలానే ఉద్దేశ్యం తో ప్రభుత్వ కార్యాలయాల సందర్శింప చేసి మా విద్యార్థులు కూడా ఉన్నత స్థాయి లో ఉండేలా లక్ష్యం ఏర్పర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అధికారులు, పాఠశాల ప్రిన్సిపాల్ కుడేల నిఖిత, డైరెక్టర్లు చిప్ప మోహన్, షహనాజ్ బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాకవి కాళోజీ నారాయణరావు వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త : ప్రజాకవి, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రదాత, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి వేడుకలు కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ప్రజల కష్టాలను, సామాజిక సమస్యలను తన కవిత్వం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు కాళోజీ నారాయణరావు గారన్నారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతి, ప్రజల హక్కుల కోసం తన కలం ద్వారా నిరంతరం పోరాడిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కాళోజీ గారు అందించిన సాహిత్య సేవలు, ప్రజాస్వామ్య విలువలు, ప్రజా చైతన్యానికి చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ఆశయాలను, స్ఫూర్తిని భావితరాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాల మాధురి వినోద్, కొక్కర మహేష్, పొట్ట సురేందర్, శ్వేతా కిరణ్, టేకుల శిరీష నరేష్, నాయకులు దారిశెట్టి రాజేష్, బైరి విజయ్లతో పలువురు నాయకులు పాల్గొన్నారు.



భూముల రీసర్వే పైలెట్ ప్రాజెక్టుగా లింగంపేట గ్రామం ఎంపిక

రైతుల భూ సరిహద్దుల సమస్యలకు పరిష్కారం చూపేలా రీసర్వే తహసీల్దార్ వసం



భీమారం, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమంలో భాగంగా భీమారం మండలంలోని లింగం పేట గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామంలో భూముల రీసర్వే కార్యక్రమాన్ని తహసీల్దార్ కోట వసంత ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సుప్రియ హరీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వసంత మాట్లాడుతూ మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా లింగంపేట గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. రీసర్వేలో భాగంగా తొలుత గ్రామ సరిహద్దులు, భూముల హద్దులు గుర్తిస్తామని, అనంతరం చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు, ఇతర ప్రభుత్వ ఆస్తులను సర్వే చేస్తామని వివరించారు. గ్రామ పరిధిలోని భూముల వాస్తవ స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రెవెన్యూ రికార్డులతో సరిపోల్చడం ద్వారా భూముల వివరాలను స్పష్టంగా నమోదు చేస్తామని తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు, అందుబాటులో ఉన్న పాత భూ రికార్డులు, ఇతర ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. సర్వే సమయంలో రెవెన్యూ, సర్వే సిబ్బందికి గ్రామ ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. గ్రామ సర్పంచ్ సుప్రియ హరీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు తమ భూముల సరిహద్దులకు సంబంధించిన సమస్యలు, వివాదాల పరిష్కారానికి రీసర్వేను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఐ సాయిలు, సర్వేయర్ మహేష్, ఆర్ఐ వినోద్, జీపీఓ నరేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజారెడ్డి, వార్డు సభ్యుడు లోకేష్, గ్రామస్తులు అరుణ్, నల్లాల శేఖర్, జవ్వాజి రాజేందర్, చిన్న సాయిరెడ్డి, జలపతి రెడ్డి, మిట్టపల్లి లింగారెడ్డి, నారాయణ రెడ్డి, చింతకింది రాజం, కోటగిరి శంకర్, శ్రీపాల్ రెడ్డి, వెల్మల లక్ష్మి రెడ్డి, కేతిరెడ్డి లింగారెడ్డి, కత్తెరపాక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లకు కొత్తగా 1173 చేయూత పెన్షన్లు మంజూరు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంతో పాటు కోరుట్ల మండలానికి 1173 చేయూత పింఛన్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో దివ్యాంగులు 131, ఒంటరిమహిళా 132, గీత కార్మికులు 23, వితంతు 350తో మొత్తం 636, కోరుట్ల మండలంలో దివ్యాంగులు 75, గీత కార్మికులు 161, వితంతు 207 తో మొత్తం 527 పెన్షన్ లో మంజూరు అయ్యాయో తెలిపారు. పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు జువ్వాడి అభినందనలు తెలిపారు.

కోరుట్ల వార్త



ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, లయన్స్ క్లబ్ ఆఫ్ కోటినవదుర్గ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంటెడ్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యా ర్థులలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించారు. వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని, వారికి నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుంటుక మహేష్, కోటినవదుర్గ అధ్యక్షురాలు గుంటుక వందన, కార్యదర్శి బెజ్జంకి శ్రీనివాస్ రావు, జోన్ చైర్మన్ కుందారపు మహేందర్, లయన్ పదాల నారాయణ గౌడ్, లయన్ కల్లెం గంగారెడ్డి పాల్గొన్నారు.

కందకాల పనుల పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని సర్పరాజ్ పల్లి గ్రామంలో వీబీజీ రామ్‌జీ పథకం కింద చేపడుతున్న ఖండిత కందకాల పనులను ఎంపీడీఓ వోదెల రామకృష్ణ పరిశీలించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత లక్ష్యాల ప్రకారం పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేసి, భూగర్భ జలాల పెంపునకు ఖండిత కందకాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచడంతో పాటు నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నత్తి రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్యామల పాల్గొన్నారు.

గడి పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలోని ప్రాథమిక ఎస్ఆర్ఎస్పి క్యాంప్, గడి పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. బాలల దినోత్సవ ప్రాముఖ్యతను ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు వివరిస్తూ, భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపు కుంటామని తెలియజేశారు. విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ రహూఫ్, పూర్ణ చందర్, ధన లక్ష్మి, సుమలత, సరస్వతి, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్గొండ గోదావరి ఒడిలో వెలుగుల త్రికూటాలయం..

కార్తీక పౌర్ణమి శోభకు ఆలయం ముస్తాబు

25 ఏళ్లుగా అంగరంగ వైభవంగా లక్ష దీపోత్సవం..

శాతవాహనుల కాలం నాటి చారిత్రక రామాలయానికి ప్రత్యేక గుర్తింపు

ఆలయ సేవలో మాజీ సర్పంచ్ చిలువేరి లక్ష్మీ అంకితభావం..

తొలి ఏకాదశి నుంచి అఖండ జ్యోతి



మల్లాపూర్ ప్రభాతవార్త: గోదావరి నది పవిత్ర జలాల చెంత.. ప్రకృతి రమణీయత నడుమ.. ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతూ భక్తుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న చారిత్రక పుణ్యక్షేతం వాల్గొండ త్రికూటాలయం రామాలయం. శాతవాహనుల కాలం నాటి చారిత్రక నేపథ్యం కలిగిన ఈ పురాతన ఆలయం ఎన్నో విశిష్టతలకు నిలయంగా నిలుస్తోంది. ఆలయానికి ఎదురుగా గోదావరి నది పరవళ్లు తొక్కుతూ ప్రవహించడం, ఉత్తర ద్వార ముఖంగా ఆలయం కొలువుదీరడం ఈ క్షేత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కార్తీక మాసం వచ్చిందంటే చాలు.. ఆలయం దీపకాంతులతో వెలిగిపోతూ భక్తిభావాన్ని నింపుతుంది.

తొలి ఏకాదశి నుంచి అఖండ జ్యోతి.. కార్తీక పౌర్ణమికి గరుడ స్తంభంపై మహాజ్యోతి!

వాల్గొండ త్రికూటాలయం ప్రత్యేకతల్లో ప్రధానమైనది తొలి ఏకాదశి నుంచి నిరంతరంగా వెలుగుతున్న అఖండ జ్యోతి. తొలి ఏకాదశి రోజున వెలిగించే ఈ పవిత్ర దీపం కార్తీక పౌర్ణమి వరకు నిరంతరాయంగా కొనసాగడం భక్తుల్లో ప్రత్యేక భక్తివిశ్వాసాన్ని కలిగిస్తోంది. కార్తీక పౌర్ణమి రోజున ఈ జ్యోతిని ఆలయంలోని పురాతన గరుడ స్తంభంపైకి తీసుకెళ్లి మహాజ్యోతిగా ప్రజ్వలింపజేస్తారు. ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా మహాజ్యోతిని వెలిగించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. గరుడ స్తంభంపై వెలిగే మహాజ్యోతిని దర్శించుకునేందుకు భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. ఒక దీపం.. ఒక నమ్మకం.. ఒక పవిత్ర సంప్రదాయంగా కొనసాగుతున్న ఈ అఖండ జ్యోతి ఆలయానికి ఆధ్యాత్మిక కిరీటంగా నిలుస్తోంది.

25 ఏళ్లుగా లక్ష దీపోత్సవం.. లక్ష్మీ భక్తికి నిలువెత్తు నిదర్శనం!

ఈ ఆలయంలో గత 25 ఏళ్లుగా లక్ష దీపోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం విశేషం. వాల్గొండ మాజీ సర్పంచ్ చిలువేరి లక్ష్మిమి ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆమె ప్రారంభించిన ఈ పవిత్ర సంప్రదాయాన్ని నేటికీ గ్రామస్తులు ఐకమత్యంతో కొనసాగిస్తున్నారు. కార్తీక మాసంలో ఆలయ ప్రాంగణమంతా దీపాల వెలుగులతో ప్రకాశిస్తూ భక్తులకు కనువిందు చేస్తుంది. లక్షలాది దీపాల కాంతులతో గోదావరి తీరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటుంది.

తెల్లవారుజామున నాలుగు గంటలకే ఆలయ సేవలు.. చిలువేరి లక్ష్మీ అంకితభావం!

ఆలయంపై చిలువేరి లక్ష్మిమికి ఉన్న భక్తి, అనురాగం ప్రత్యేకమైనవి. ప్రతిరోజూ తెల్లవారుజామునే నిద్రలేచి సుమారు నాలుగు గంటల సమయంలో గోదావరిలో పవిత్ర స్నానం ఆచరించి ఆలయానికి చేరుకుంటారు. అక్కడ దీపాలు వెలిగిస్తూ స్వామివారి సేవలో నిమగ్నమవుతారు. నిత్యం ఆలయ సేవలోనే ఆనందాన్ని వెతుక్కుంటూ భక్తిశ్రద్ధలతో సేవలందించడం ఆమె జీవితంలో ఒక భాగంగా మారింది. 25 ఏళ్ల క్రితం లక్ష దీపోత్సవానికి శ్రీకారం చుట్టి, నేటికీ ఆ సంప్రదాయం కొనసాగేందుకు కృషి చేస్తుండటం ఆమె అంకితభావానికి నిదర్శనం. ఆమె సేవలను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

తెలంగాణతో పాటు మహారాష్ట్ర నుంచి భక్తుల రాక!

వాల్గొండ త్రికూటాలయాన్ని దర్శించుకునేందుకు మల్లాపూర్ మండలంతో పాటు హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు తరలివస్తుం టారు. ముఖ్యంగా కార్తీక పౌర్ణమి రోజున ఆలయం భక్తజనసంద్రంగా మారుతుంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు సైతం ఈ పవిత్ర వేడుకల్లో పాల్గొంటారు. లక్షలాది దీపాల వెలుగులు, గోదావరి నది ప్రకృతి అందాలు, గరుడ స్తంభంపై మహాజ్యోతి ప్రజ్వలన భక్తులకు మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తాయి.

గోదావరి పుష్కరాల నాటికి ఆలయానికి మహర్దశ కల్పించాలి!

చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ త్రికూటాలయాన్ని మరింత అభివృద్ధి చేయాల్సి న అవసరం ఉందని వాల్గొండ గ్రామస్తులు, మల్లాపూర్ మండల ప్రజలు కోరుతున్నారు. వివిధ జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, స్నానఘట్టాలు, రహదారులు, విద్యుత్ దీపాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే అభివృద్ధి పనులు చేపట్టి ఈ పవిత్ర క్షేత్రానికి మరింత శోభ తీసుకురావాలని ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

గోదావరి సాక్షిగా వెలుగుతున్న భక్తి జ్యోతి.. భావితరాలకు అందించాల్సిన ఆధ్యాత్మిక వారసత్వం!

చరిత్రకు సాక్షిగా నిలిచిన పురాతన త్రికూటాలయం.. ప్రకృతి అందాలను పంచుతున్న గోదావరి తీరం.. తొలి ఏకాదశి నుంచి వెలుగుతున్న అఖండ జ్యోతి.. కార్తీక పౌర్ణమి రోజున గరుడ స్తంభంపై ప్రజ్వలించే మహాజ్యోతి.. 25 ఏళ్లుగా కొనసాగుతున్న లక్ష దీపోత్సవ సంప్రదాయం.. చిలువేరి లక్ష్మిమి వంటి భక్తుల నిస్వార్థ సేవలు.. ఇవన్నీ వాల్గొండ త్రికూటాలయానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తున్నాయి.దీపం వెలిగించడం ఒక ఆచారం కావచ్చు.. కానీ ఆ దీపం నిరంతరం వెలిగేలా కాపాడటం ఒక భక్తి తపస్సు. తరతరాలుగా కొనసాగాల్సిన ఈ పవిత్ర సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ, వాల్గొండ త్రికూటాలయాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని భక్తులు, గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

ప్రతి ఏడాది లక్షదీపోత్సవానికి హాజరవుతాను- నాగమణి, ఆదర్శ మహిళ అవార్డు గ్రహీత సాతారం



వాల్గొండ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే లక్షదీపోత్సవానికి ప్రతి సంవత్సరం తప్పకుండా హాజరవుతానని ఆదర్శ మహిళ అవార్డు గ్రహీత నాగమణి సాతా రం అన్నారు. ఈ ఆలయంలో కొనసా గుతున్న ప్రాచీన సంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయని తెలిపారు. గోదావరి నది ఒడ్డున వెలసిన ఈ పవిత్ర ఆలయ పరిసరాలు ఎంతో ఆహ్లాద కరంగా, ప్రశాంతంగా ఉంటాయ ని పేర్కొన్నారు. ప్రతి ఏడాది లక్షదీ పోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభూతినిస్తుందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

గల్లీ నుంచి ఢిల్లీ వరకు వరుణ్ విజయ ప్రస్థానం

రాష్ట్రపతితో భేటీ...

ప్రభాత వార్త కోనరావుపేట గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థి వరుణ్ తన కృషి, పట్టుదలతో ఐఐటీలో సీటు సాధించడమే కాకుండా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ని కలుసుకునే అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నాడు.మర్రిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో 2023 బ్యాచ్ లో విద్యనభ్యసించిన వరుణ్ ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలోని ప్రతిష్ఠాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఐ టి ఐ లో బీటెక్ మొదటి సంవత్సరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో విద్యనభ్యసిస్తున్నాడు. గ్రామీణ విద్యార్థి దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలో ప్రవేశం పొందడం, రాష్ట్రపతిని కలుసుకోవడం పాఠశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ రామ్ సూరత్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వరుణ్ ను ప్రత్యేకంగా అభినందించారు. వరుణ్ విజయం ఏకలవ్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయ కమని, పాఠశాలలో విద్యనభ్యసించిన సమయంలో ఉపాధ్యాయులు అందిం చిన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం ఎంతో విలువైనవని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం పట్టుదలతో కృషి చేస్తే దేశ అత్యున్నత విద్యాసంస్థల్లో స్థానం సంపాదించడమే కాకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని వరుణ్ నిరూపించాడని ఉపాధ్యాయ బృందం తెలిపింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.





నీటి ఎద్దడిని అధిగమించేందుకు ఆరుతడి పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలి

పోత్కపల్లిలో కేతి బచావో అభియాన్ కార్యక్రమం

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ, కేవీకే రామగిరిఖిల్ల ఆధ్వర్యంలో కేతి బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు చేశారు.రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకొని, పరీక్షల ఆధారంగా అవసరమైన ఎరువులను మాత్రమే వినియోగించాలని సూచించారు. సమగ్ర ఎరువుల యాజమాన్యం, పురుగుమందులు, కలుపు నివారణ మందుల వినియోగంలో సరైన పద్ధతులను పాటించాలని తెలిపారు.ప్రస్తుత యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒక ఎకరం వరి సాగుకు వినియోగించే నీటితో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగు చేయవచ్చని వివరించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పెసర, మినుము, నువ్వులు, వేరుశనగ, మొక్కజొన్న, శనగ, పొద్దుతిరుగుడు వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కేవీకే రామగిరిఖిల్ల శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న, మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య, మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు రెడ్డి రజనీకాంత్, ఏఈఓ మోనిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు అప్పన్నపేట జెడ్పీహెచ్ ఎస్ విద్యార్థులు

ఎస్జీఎఫ్ అండర్17 పోటీలకు అలీషా, మెండే మారుతి ఎంపిక

విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం





పెద్దపల్లి, ప్రభాతవార్త: ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన అప్పన్నపేట జెడ్పీహెచ్ ఎస్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరఫున ప్రదర్శించిన క్రీడా నైపుణ్యంతో అలీషా, మెండే మారుతి ఎస్జీఎఫ్ అండర్17 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వేల్పుల సురేందర్ తెలిపారు. ఈ పోటీలు మహబూబ్‌నగర్ జిల్లాలో 14, 15 తేదీల్లో జరగనున్నాయి. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. పురుషోత్తం అభినందించారు. ఉపాధ్యాయులు అశోక్, రాజేశ్వరరావు, కనకయ్య, సారయ్య, శ్రీనివాస్, భాస్కర్, శ్రీదేవి, సోనీ, వాసంతి, జ్యోతి, పద్మ, అనూష, శ్యామల, సుమిత్‌తో పాటు విద్యార్థులు ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

పాము కాటుతో పాడిగేదే మృతి



చందుర్తి: ప్రభాతవార్త చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో పాము కాటు తో పాడి గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన చింత పంటి దేవవ్వకు చెందిన పాడి గేదే ను వ్యవసాయ క్షేత్రంలో ఉంచగా పాము కాటు వేయడంతో పాడి గేదె మృతి చెందింది. దీని విలువ 90 వేల వరకు ఉంటుందని బాధితురాలు దేవవ్వ తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే సన్న బియ్యం విక్రయించాలి

మెట్ పల్లి లో నూతన బియ్యం పంపిణీ దుకాణం ప్రారంభించిన డీసీఎస్ఓ జితేందర్ రెడ్డి

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ఆదేశాల మేరకు వినియోగదారులకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ప్రత్యేక ధరలకు అందించాలనే ఉద్దేశంతో మెట్ పల్లి పట్టణంలో రైస్ మిల్ అండ్ రైస్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన బియ్యం పంపిణీ దుకాణాన్ని శుక్రవారం జగిత్యాల జిల్లా పౌరసరఫరాల అధికారి (డీసీఎస్ఓ) జితేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధరలకే సన్న బియ్యం విక్రయించాలనే లక్ష్యంతో ఈ దుకాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వినియోగదారులకు తక్కువ ధరకు నాణ్యమైన సన్న బియ్యం



అందుబాటులోకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిల్లర్లు, బియ్యం వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీటీసీఎస్ ఉమాపతి, జగిత్యాల ఎఫ్‌డీటీసీఎస్ రాజేంద్రప్రసాద్, ఎఫ్ఐ రాజేంద్రరావు, రైస్ మిల్ అండ్ రైస్ ట్రేడర్స్ యజమానులు కోట గంగాధర్, దొంతుల నాగభూషణం, కంభంపాటి కిరణ్, మహాజన్ శివకుమార్, దొంతుల పవన్, చింత గణేష్, నూనె కిషన్, నూనె నాగరాజు, ముక్క సంజీవ్, రాజేష్ తదితర వ్యాపారులు

ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలం లోని శ్రీనివాస్ నగర్ గ్రామంలో శుక్రవారం నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. వేద పండితులు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు పాడి పంటలతో,సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన గ్రామ పెద్దలు, దాతలు, యువకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయకుమార్,గ్రామ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్



గౌడ్, ఏఎంసీ చైర్మన్ రేవల్లి రాజలింగం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఓదెలు యాదవ్, ఎరవేణి రామాంజనేయులు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పురం శంకర్, ఉపాధ్యక్షుడు కూన చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి అనవేని కుమార్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కూన శంకర్,ఉపాధ్యక్షుడు కూన రమేష్.ప్రధాన కార్యదర్శి అనవేని రాజు,గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రారంభానికే పరిమితమైన కొనుగోలు కేంద్రాలు

మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్, ప్రభాతవార్త :

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనుగోలు చేయడం లేదని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైస్ మిల్ అలాట్మెంట్ రాలేదనే సాకుతో రైతులను తిప్పి పంపుతున్నారని, దీంతో రైతులు దళారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవాల్సి వస్తోందని మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణ రావు తో కలిసి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభం కాకపోవడంతో రైతులకు వేరే గత్యంతరం లేకుండా పోయిందని, చేసేది లేక దళారులను ఆశ్రయించి మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి దుష్టతి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులు



క్వింటాకు వందల రూపాయలు నష్టపోతున్నారని చెప్పారు.కేంద్రాలు ప్రారంభించినట్లు ఫొటోలకు ఫోజులిచ్చిన ప్రభుత్వం, కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ధాన్యం అమ్ముకోలేక రైతులు కేంద్రాల వద్దనే పడిగాపులు కాస్తున్నారని, తెచ్చిన ధాన్యం ఎండకు ఎండి ప్రేమ శాతం తగ్గి నష్టపోతున్నారని అన్నారు.వెంటనే రైస్ మిల్స్ అలాట్మెంట్ పూర్తి చేసి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, శాతరాజు యాదగిరి, రామంచ గోపాల్ రెడ్డి, పిట్టల మధు, పార్నంది కేశవ్, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వంపై ఆరోపణలు రసమయి మానుకోవాలి

మానకొండూర్ మార్కెట్ చైర్మన్ రేవల్లి రాజలింగం

మానకొండూర్, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అబద్దాలు మాట్లాడుతూ అర్థరహిత ఆరోపణలు మానుకోవాలని మానకొండూర్ ఏఎంసి చైర్మన్ రేవెల్లి రాజలింగం సూచించారు. శుక్రవారం మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మార్కెట్ చైర్మన్ రేవెల్లి రాజలింగం మాట్లాడుతూ..వరి ధాన్యం కొనుగోళ్ల అంశంపై రసమయి బాలకిషన్ అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని,రసమయి అబద్దాలు మానుకోవాలని హితవు పలికారు..గత బిఆర్ఎస్ పాలనలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఒక్కో రైతు వద్ద తరుగు పేరుతో 5 నుండి 10 కిలోలు కోత విధించారన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో రైతులు వరి ధాన్యం మంటల్లో తగలబెట్టిన చరిత్రను మరిచిపోవద్దన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో సన్న వడ్లు పండించిన రైతులకు లాభం చేకూరుతుందన్నారు.రైతులు సన్న వడ్లను రూ.3500 వరకు విక్రయిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ డిక్లరేషన్ ను రసమయి వక్రీకరిస్తున్నారన్నారు.తాను ఊటూర్ సోసైటీలో ఉద్యోగిగా పని

గ్రామ పంచాయతీ అభివృద్ధి శిలాఫలకాలలో వార్డు సభ్యుల పేర్లు చేర్చాలి

నాగుల సాంబయ్య గౌడ్ వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి

బోయిన్ పల్లి ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీల అభివృద్ధి పనుల శిలా పలకాల



పై వార్డు సభ్యుల పేర్లు చేర్చాలని వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులలో నిరంతరం కృషి చేస్తున్నారు ప్రభుత్వం గుర్తించి శిలాఫలకాలపై పేర్లు పెట్టాలని డిమాండ్ చేశారు.

మెట్‌పల్లి వార్త

జాబ్ మే లను సద్వినియోగం చేసుకోండి

యూత్ నాయకుడు క్యాతం నరేష్ రెడ్డి

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండల యువతి యువకులు పదో తరగతి నుండి డిగ్రీ చదువుకున్న యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మల్లాపూర్ మండల యువ నాయకులు కేతమ్ నరేష్ రెడ్డి శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. మన కోరుట్ల శాసనసభ్య నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ యువత యువత నిరుద్యోగం ఉండకూడదని హైదరాబాద్ కంపెనీలతో మాట్లాడి జాబ్ మేళా నిర్వహిస్తున్నాడని దీనిని యువతి యువకులు సద్వినియోగం చేసుకొని కుటుంబానికి భారం కాకుండా మండలాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు యూనిఫామ్‌ల పంపిణీ

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని మల్లాపూర్, వాల్గొండ గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల సందడితో కళకళలాడాయి. అంగన్వాడీ కేంద్రాలు1, 2లో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. విద్యాబాటలో తొలి అడుగు వేస్తున్న చిన్నారులతో అక్షరాలు దిద్దించి, వారిలో చదువుపై ఆసక్తిని పెంపొందించారు.మల్లాపూర్ అంగన్వాడీ కేంద్రం1లో టీచర్ వకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. కొత్తగా అక్షరాలు నేర్చుకుంటూ చిన్నారులు ఆనందంతో కేరింతలు కొట్టారు.చిన్న వయస్సు నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించి, భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. చిన్నారులకు విద్యాబాటలో తొలి అడుగులు వేయిస్తున్న అంగన్వాడీ సిబ్బంది కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉపసర్పంచ్ సోమరెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు బూరం గంగాభవాని, వసంత, రాధ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తుగా బాలల దినోత్సవ వేడుకలు

ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త:



మండలంలోని ఇబ్రహీంపట్నం జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో ముందస్తుగా బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా, చురుకైన పాత్ర పోషిస్తూ వివిధ కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఎంతో ఉత్సాహంగా ప్రోత్సహిస్తూ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, వారి ప్రతిభను ప్రశంసించారు. బాలల దినోత్సవం విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఖరీఫ్ లో దళారుల పంట పండింది

!కొనుగోలు కేంద్రాలు తెరిచినా తూకం ఆలస్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు మేలుకోని మండల అధికారులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ఖరీఫ్ ధాన్యం దళారుల పాలవుతోంది.ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం విక్రయించి లాభం పొందాల్సిన రైతులు,సరైన సమయంలో కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో తక్కువ ధరలకే ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటున్నట్లు సమాచారం.దీంతో రైతుల కష్టాన్ని ఆసరాగా చేసుకుంటున్న దళారులు అందినకాడికి దండుకుంటున్నారు...క్వింటాలుకు రూ.400 వరకు తక్కువ ధర..మండలంలోని పలు గ్రామాల్లోదళారులు రైతుల వద్ద నుంచి సన్నరకం ధాన్యాన్ని క్వింటాలుకు రూ.2,400,దొడ్డురకం ధాన్యాన్ని రూ.2,000 చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పోలిస్తే తక్కువ మొత్తానికే ధాన్యం విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు,అనంతరం అధిక ధరలకు విక్రయిస్తూ లాభాలు పొందుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి...30 కేంద్రాలు ప్రారంభించినా.. తూకాలు ఏవీ?..ప్రభుత్వం మండలంలోని అన్ని గ్రామాలను కలుపుకొని సుమారు 30 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది.అయితే కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ క్షేతస్థాయిలో ధాన్యం



తూకాలు ఆశించిన స్థాయిలో మొదలుకాకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించేందుకు ఎదురుచూస్తూ సమయం వృథా చేసుకోవడం కంటే వచ్చిన ధరకు దళారులకే అమ్ముకోవడం మేలని కొందరు రైతులు భావిస్తున్నట్లు సమాచారం...అధికారుల పర్యవేక్షణ ఏదీ?..ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన లక్ష్యం నెరవేరాలంటే వెంటనే ధాన్యం తూకాలు ప్రారంభించి,కొనుగోళ్లను వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది.రైతులు దళారుల చేతుల్లో నష్టపోకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి,ఉన్న ప్రతి గింజకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం అమ్మని మిగతా రైతులు కోరుతున్నారు.లేకుంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు కాగితాలకే పరిమితమై,దళారులకే పంట పండే పరిస్థితి కొనసాగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఆసరా లేని వారికి ప్రభుత్వం చేయూత

670 మందికి పెన్షన్ పత్రాలు అందించినఎమ్మెల్యే కవ్వంపల్లి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో శుక్రవారం నిర్వహించిన నూతన చేయూత పెన్షన్‌దారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని 670 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పెన్షన్ల పంపిణీలో జాప్యం చేయడమే కాకుండా, అనర్హులకు పెన్షన్లు మంజూరు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాయని విమర్శించారు .కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు.ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గృహలక్ష్మి,ఇందిరమ్మ ఇళ్ల వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజల మన్ననలు పొందుతోందని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి,అక్రమాల గూర్చిచెప్పనలవి కాదన్నారు.గతంలో స్థానికంగా జరిగినట్లు ఆరోపణలు



ఎదుర్కొన్న దోపిడీ వ్యవహారాలపై కూడా ప్రజలకు వివరించారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.పెన్షన్ మంజూరి కానీ వారు నిరాశకు గురి కావద్దని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పీడీ లక్ష్మీనారాయణ,ప్రత్యేక అధికారి రామకృష్ణ,ఎంపిడివో శశికళ,ప్యాక్స్ చైర్మన్ రమణా రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సాహిత్య వినయ్,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు మామిడి రాజు,పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు కట్ట సౌమ్య,ఆయా గ్రామాల సర్పంచులు,అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

కొత్తచెరువు నాలాలను పునరుద్ధరించాలి

ఏఐ ఎఫ్ టి యు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: పట్టణంలోని కొత్తచెరువు నాలాలను పునరుద్ధరించాలని పూర్వపు నాళాలను గుర్తించి చెరువు నీళ్లు యధావిధిగా పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఐ ఎఫ్ టి యు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సోమిశెట్టి దశరథ మాట్లాడుతూ నాళాలను కబ్జా చేసిన అక్రమ దారులపై చర్యలు తీసుకోవాలన్నారు. సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం ముట్టడి విజయవంతం చేయాలన్నారు. శ్రీనగర్ కాలనీ శాంతినగర్ ప్రజల ఇబ్బందుల మీద అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తాత్కాలికంగా ఏర్పాటు చేసిన శ్రీనగర్ కాలనీ కచ్చా కాలువ రద్దు చేయాలని



అన్నారు. చంద్రంపేట ఎక్స్ రోడ్ నుండి సిరిసిల్ల మొదటి బైపాస్ ను కలిపే రోడ్డు పనులు పూర్తి చేయాలని సర్వే నెంబర్ 71,72లలో విధించిన నిషేధం ఎత్తివేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొండ శ్యామ్, సత్తయ్య, బొల్లబత్తిని ఎల్లయ్య,గుజ్జ దేవదాసులు పాల్గొన్నారు

బాల్యవివాహాలు చట్ట రిత్యా నేరం

స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు

బాల్యవివాహ రహిత రాజన్న సిరిసిల్ల జిల్లా లక్ష్యంగా పోస్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

బాల్యవివాహాలు చట్టరీత్య నేరమని స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి వెంకటేశ్వర్లు తెలిపారు. బాల్యవివాహాల నిర్మూలన అవగాహన పోస్టర్‌ను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన బాల్యవివాహ రహిత భారతదేశం లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బాల్యవివాహాల వల్ల బాలికల భవిష్యత్తు, విద్య, ఆరోగ్యం, సామాజిక జీవితంపై కలిగే ప్రతికూల ప్రభావాలను వివరించారు. బాల్యవివాహాల నివారణకు పోలీస్ శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాల్యవివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాజన్న సిరిసిల్ల జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా



తీర్చిదిద్దేందుకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ కవిత,ఆశిత ఎన్జీవో స్టేట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పర్వతాలు, ఫైనాన్స్ మేనేజర్ వెంకటేష్, చైల్డ్ హెల్ప్‌లైన్ చైల్డ్ కోఆర్డినేటర్ స్రవంతి, జిల్లా కోఆర్డినేటర్ లహరి, హరిబాబు, ప్రశాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

టీబీ నివారణ లక్ష్యంగా వైద్య శిబిరం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వల్లంపట్ల గ్రామంలో శుక్రవారం ఉచిత చెస్ట్ ఎక్స్‌రే శిబిరం నిర్వహించారు.జిల్లా కలెక్టర్,జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏంజెలినా ఆల్ఫ్రెడ్ ఆదేశాల మేరకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో గ్రామంలోని 45 మంది హైరిస్క్ వ్యక్తులకు ఉచితంగా ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. టీబీ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి,వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేరెళ్ల విజయ్, టీబీ సూపర్‌వైజర్లు జేత్య,హెల్త్ సూపర్‌వైజర్ ప్రేమలత,ఎక్స్‌రే టెక్నీషియన్ బాలు,ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్టు జిల్లా లీడ్ నాగరాజు,ఏఎన్ఎం సుమలత,ఆశా కార్యకర్తలు,ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నెహ్రూనగర్ పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త



:భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక నెహ్రూనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. నెహ్రూ గొప్పతనాన్ని, బాలల దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. వేడుకల్లో భాగంగా ఖిస్వయం పరిపాలన దినోత్సవంఖి నిర్వహించగా, విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. ఉత్తమ బోధన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి, అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందిని, లావణ్య, ఊరడి రవి, వేదప్రకాష్ జోషి, కరుణ, రూప తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పై రైతులకు అవగాహన సదస్సు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



మండల రైతువేదికలో రీ సర్వే పై రీజనల్ డివిజన్ అధికారి ఆధ్వర్యములో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డిఓ శ్రీధర్ బాబు మాట్లాడుతూ మోర్రాపూర్,గూడూరు గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ సర్వే లో రైతులు,గ్రామ సర్పంచ్ లు అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమములో ఎంపిడిఓ లచ్చాలు,సర్వేయర్,వ్యవసాయ అధికారి అనుష,వ్యవసాయ విస్తరణ అధికారులు,గ్రామ కార్యదర్శులు,రేషన్ డీలర్లు,రీ సర్వే బృందాలు,గూడూరు సర్పంచ్ చీటి సునీత, మొర్రాపూర్ బుక్యారాజు లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కన్నాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సిరిగిరి తిరుపతి-భాగ్య దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నూతన గృహంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని, తిరుపతి-భాగ్య దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, సీనియర్ నాయకులు సమిండ్ల శ్రీనివాస్,కౌన్సిలర్ కూతురు రాజేష్,స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ నాయకులు, పాల్గొన్నారు.

సార్గమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ హైదర్ పల్లి గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన సార్గమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్య క్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరిపై సార్గమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్య క్రమాల వల్ల గ్రామంలో శాంతిసౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని పేర్కొంటూ, గ్రామం సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు, సకల అభివృద్ధితో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, కౌన్సిలర్ కూతురు రాజేష్,మాజీ ఉపసర్పంచ్ గంగాధర్,స్థానిక ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న జీవన్ రెడ్డి,దావ వసంత సురేష్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ వంజరిపల్లె గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గొల్లపల్లె గ్రామంలో జరిగిన ఓ వివాహ వేడుకకు వారు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి,వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాలలో ఘనంగా జన జాతీయ గౌరవ దివస్ వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జన జాతీయ గౌరవ దివస్‌ను పురస్కరించుకుని జగిత్యాల మండల రూరల్ పరిధిలోని ధర్మారం అంగన్‌వాడీ సెంటర్1,జాబితాపూర్ అంగన్‌వాడీ సెంటర్4 లలో పూర్వ బాల్య సంరక్షణ విద్యా దినోత్సవం,సమాజ ఆధారిత కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.గ్రామపంచాయతీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో చిన్నారులు,తల్లులు,స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.మూడు నుండి ఆరు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు,జీవన విధానాలు అలాగే దేశ గొప్ప గిరిజన నాయకుల సేవల గురించి ఆటలు, పాటలు, కథలు, చిత్రలేఖనం ద్వారా సులభంగా అవగాహన కల్పించారు. చిన్నారుల్లో చిన్ననాటి నుంచే మన దేశీయ సంస్కృతి పట్ల గౌరవభావం పెంపొందించేలా ఈ కార్యక్రమాలను రూపకల్పన చేశారు.అలాగే తల్లులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు,సమాజ సభ్యుల భాగస్వామ్యంతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఇందులో గిరిజనుల గొప్ప చరిత్ర,సాంప్రదాయ ఆహార పదార్థాలు,చిరుధాన్యాల ప్రాముఖ్యత, పౌష్టికాహారం, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, చిన్నారుల సంరక్షణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల ద్వారా చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి, సమాజంలో ఆరోగ్యం, పోషకాహారంపై మంచి చైతన్యం వచ్చిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పవిత్ర,ధర్మారం అంగన్‌వాడీ సెంటర్1 టీచర్ సరిత,జాబితాపూర్ అంగన్‌వాడీ సెంటర్4 టీచర్ జమునలతో పాటు తల్లులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ వంజరుపల్లి గ్రామంలోని ఐలేని ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన వారికి నిర్వాహకులు, అర్చకులు ఘన స్వాగతం పలకగా,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం గ్రామంలోని మల్లన్న స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ అమ్మవారి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు, సర్పంచ్ గంగమల్లయ్య,కౌన్సిలర్ కూతురు రాజేష్,ఏఎంసీ డైరెక్టర్ శ్రీకాంత్,మాజీ ఎంపీటీసీ కుడకల లక్ష్మణ్,మాజీ ఉప సర్పంచ్ హరీష్, నాయకులు వంశీ,రవి,మహేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వి బి జి రామ్ జి పథకం ద్వారా పశుగ్రాసాల సాగుకు సూచనలు

జగిత్యాల అగ్రికల్చర్ ప్రభాతవార్త వి బిజి రాంజీ పథకం ధర భూమి నీటి వసతు ఉన్న రైతుల ఒక ఎకరంలో పశుగ్రాసం సాగు చేసుకోవడానికి 14 వేల రూపాయలు చెల్లించడానికి సిద్ధంగా ఉంది ఈ మేరకు పూర్తి వివరాలకై స్థానిక పశువైద్యాధికారి కానీ గ్రామపంచాయతీ కార్యదర్శి కానీ ఫీల్డ్ అసిస్టెంటను సంప్రదించి రైతులు అప్లై చేసుకోవచ్చని అధికారులు పేర్కొంటున్నారు ఈ మేరకు రైతులు ఆధార్ కార్డు జాబు కార్డు భూమి సాగు పాసు పుస్తకం బ్యాంకు ఖాతా గ్రామపంచాయతీ తీర్మానం ద్వారా అర్జీ పెట్టుకోవచ్చని పొలాస పశువైద్య సబ్ సెంటర్ పరిధిలోని గ్రామాలలోని రైతులకు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ శుక్రవారం విజ్ఞప్తి చేశారు

జగిత్యాల వార్త



అంతర్గామ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పాలన దినోత్సవం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల మండలం రూరల్ అంతర్గామ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడంతో పాటు క్రమశిక్షణ నేర్పారు.ఉపాధ్యాయుల పాత్రలో ఒదిగిపోతూ పాఠాలు చెప్పడం సరికొత్త అనుభూతినిచ్చిందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తాము కూడా ఉపాధ్యాయులుగా స్థిరపడతామని పలువురు విద్యార్థులు తమ ఆకాంక్షను వెలిబుచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగు సత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ భవిష్యత్తులో బాధ్యతాయుతంగా మెలుగుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు.మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు.అనంతరం స్వయం పాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సింగు సత్తయ్య చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు చీటి భూపతిరావు, బాలె సరోజ,ఎర్రోజు అనిత,మాడ రజనీకర్ రెడ్డి, భోగ రాజేందర్,వ్యాయామ ఉపాధ్యాయులు కొండ పలుకుల కోటేశ్వరరావు,లలిత తదితరులు పాల్గొన్నారు.

చింతల నిర్మలారెడ్డి, ఆడువాల జ్యోతిలకు కీలక పదవులు





జగిత్యాల టౌన్,ప్రభాత వార్త. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా పనిచేస్తున్న చింతల నిర్మలారెడ్డి నీ టీపీసీసీ అధికార ప్రతినిధిగా, జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ను జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది.ఈ నియామకాల పట్ల జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్నం కిషన్‌రెడ్డి శుక్రవారం జగిత్యాలలో ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ కోసం నిర్మలారెడ్డి, జ్యోతి లక్ష్మణ్ చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ నియామకాలు జరిగాయని ఆయన అన్నారు. ఆడువాల జ్యోతి నియామకానికి సహకరించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జగిత్యాల డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, రాష్ట్ర వేలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.నిర్మలారెడ్డి నియామకానికి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తదితరులకు కిషన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కరీంనగర్ రేకుర్తిలో ఘనంగా కాళోజీ వర్ధంతి వేడుకలు

పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

.కరీంనగర్, ప్రభాతవార్త

తెలుగు బాష సాహిత్యం, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కాళోజీ చేసిన సేవలు చిరస్మరణీయమని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ప్రజాకవి, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కాళోజీ నారాయణ రావు వర్ధంతి వేడుకలు నగరంలో ఘనంగా జరిగాయి. నగరంలోని రేకుర్తి కాళోజీ నగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాళోజీ నారాయణ రావు విగ్రహానికి మేయర్, డిప్యూటీ మేయర్‌లతో పాటు కార్పొరేటర్లు,పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాళోజీ సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. సమాజంలోని అసమానతలపై తన కలంతో గళమెత్తిన గొప్ప మానవతావాది అని



కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆనాడు కాళోజీ నారాయణ రావు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కొసం ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ, తెలుగు బాష సాహిత్యంతో ఎన్నో రకాల కవిత్వాలు, రచనలు రాసి సమాజాన్ని మేలుకొలిపారని అన్నారు. అలాంటి మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని... ఆయన స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు చాటి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు. కార్పొరేటర్లు సుధగోని మాధవి కృష్ణాగౌడ్, బోయినపల్లి ప్రవీణ్ రావు, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, గాజ రమ శివరాం, స్థానిక నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

భారత్ సమిట్‌పై బీజేపీ నేతల వ్యాఖ్యలు బాధ్యతారాహితం.

తెలంగాణ ప్రతిష్ఠను దెబ్బతీసేలా విమర్శలు చేయడం సరికాదు.

డీసీసీ అధికార ప్రతినిధి అనంతుల రమేష్.

కరీంనగర్, ప్రభాతవార్త :

భారత్ సమిట్‌పై బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నానని కరీంనగర్ డీసీసీ అధికార ప్రతినిధి అనంతుల రమేష్ పేర్కొన్నారు. భారత్ సమిట్‌ను దేశ వ్యతిరేక శక్తుల కోసమే నిర్వహిస్తున్నారంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు వ్యాఖ్యానించడం, అలాగే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి"భారత్ సమిట్ కాదు.. దేశ వ్యతిరేక సమిట్" అంటూ విమర్శలు చేయడం వారి రాజకీయ సంకుచిత వైఖరికి నిదర్శనమని ఆయన విమర్శించారు.తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు, ప్రపంచ దేశాల ప్రతినిధులు, మేధావులు, వివిధ రంగాల ప్రముఖులు ఒకే వేదికపై



చర్చించేందుకు భారత్ సమిట్ దోహదపడుతుందని తెలిపారు. ఇలాంటి అంతర్జాతీయ వేదికను స్వాగతించాల్సింది పోయి, రాజకీయ కక్షతో దేశ వ్యతిరేక కార్యక్రమంగా చిత్రీకరించడం బాధ్యతాయుతమైన నాయకుల లక్షణం కాదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, అంతర్జాతీయ పెట్టుబడులు, తెలంగాణ ఖ్యాతిని పెంపొందించే కార్యక్రమాలకు రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై నిర్మాణాత్మక సూచనలు చేయకుండా అనవసర ఆరోపణలు చేయడం ద్వారా బీజేపీ నేతలు తమ రాజకీయ ఆలోచనావిధానాన్ని బయట పెట్టుకుంటున్నారని అన్నారు.తెలంగాణ అభివృద్ధిని, రాష్ట్ర గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు

ఆల్ ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో వినూత్నంగా విక్టరీ ల్యాప్ కార్యక్రమం

కొత్తపల్లి, ప్రభాతవార్త

కొత్తపల్లి లోని ఆల్‌ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో వినూతనంగా విక్టరీ ల్యాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్‌ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరై వేడుకలను ప్రారంభించారు. వేడుకలకు ప్రారంభానికి ముందు ప్రాంగణంలో క్రీడా పతాకాన్ని ఎగురవేసారు వివిధ విభాగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి క్రీడలు అత్యంత కీలకమని క్రీడా దిగ్గజాల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకొని నిరంతరం సాధన చేయాలని పిలుపునిచ్చారు. గెలుపు మాత్రమే విజయానికి కొలమానం కాదని, ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని మరింత ఉన్నత స్థాయికి ఎదగడమే నిజమైన విజయమని ఉద్బోధించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థి ప్రదేశించినటువంటి మాక్ డ్రిల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అనంతరం వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. విజేతలను అభినందిస్తూ, ప్రతి ఒక్కరిలోనూ దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.మన దేశ క్రీడాకారులైన మేజర్ ధ్యాన్‌చంద్, కపిల్ దేవ్ సచిన్ టెండూల్కర్ విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ గంగోలి రాహుల్ ద్రవిడ్, బల్బీర్



సింగ్, అవనీ లేఖరా, సుమిత్ అంటిల్, సైనా నెహ్వాల్, పంకజ్ అద్వానీ, సానియా మీర్జా, సుశీల్ కుమార్, పి.టి.ఉష, మిల్కా సింగ్, విశ్వనాథన్ ఆనంద్, మేరీకోమ్, అభినవ్ బింద్రా తదితరులు భారతదేశ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకం మార్గదర్శకమని వారు ఆడిన ఆట ఎవరు కూడా ఆడలేరని, చాలా చక్కటి క్రీడా ప్రదర్శనతో ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. అదేవిధంగా వివిధ క్రీడల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. విజయం అనేది ఒక్కరోజులో సాధించేది కాదు.. నిరంతర సాధన, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో నిర్మించుకునే ప్రయాణం' అనే సందేశాన్ని చాటుతూ నిర్వహించిన విక్టరీ ల్యాప్ వేడుకలు విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని, స్ఫూర్తిని నింపాయి. కార్యక్రమం అనంతరం విద్యార్థులు వివిధ పాటల మీద ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి ప్రధానంగా తుజ్మే రబ్ దిక్త హై, యాలలో...యాలలో ఇరుముడి చిత్రం నుండి పాట నృత్యాలు అత్యంత ఆకట్టుకొని స్ఫూర్తినింపాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

కరీంనగర్‌లో టీఎన్జీవోల సంఘం జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం

.కరీంనగర్ ప్రభతవార్త :

కరీంనగర్ టీఎన్జీవోల సంఘ భవనంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు, హక్కులు భవిష్యత్ కార్యాచరణపై పలు కీలక అంశాలపై చర్చించారు. డిసెంబర్ 12న భారీ ర్యాలీ:ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 12న నిర్వహించనున్న భారీ ర్యాలీకి టీఎన్జీవో కేంద్ర సంఘం ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా నుంచి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. సీపీఎస్‌పై ప్రభుత్వం వెంటనే కమిటీని ఏర్పాటు చేసి, ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణకు సంబంధించి కమిటీ త్వరగా వేసి స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలనిపెండింగ్‌లో ఉన్న పీఆర్సీ కమిటీ నివేదికను త్వరగా తెప్పించుకొని, ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పీఆర్సీని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ ద్వారా నాణ్యమైన వైద్య సేవలు, మెరుగైన చికిత్స అందేలా



ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.అదేవిధంగా, నెట్‌వర్క్ హాస్పిటల్ సర్వీసెస్) పరిధిలో ఉద్యోగులకు అందించే వైద్య సేవల విషయంలో ఏ ఉద్యోగి కూడా ఆసుపత్రుల్లో ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని, ఆసుపత్రులు ఉద్యోగుల నుంచి అదనపు చార్జీలు వసూలు చేయకూడదని స్పష్టం చేశారు. ఏదైనా సందర్భంలో అదనపు చార్జులు కానీ డబ్బులు వసూలు చేసే ప్రయత్నం చేసినటువంటి ఆస్పత్రుల యొక్క వివరాలు సంఘానికి తెలుపాలని ఇతర ఉద్యోగుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని సమావేశంలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు,పట్టణ అధ్యక్షులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

కరీంనగర్ వార్త



భారత్ సమ్మిట్ లో పాల్గొన్న కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్, ప్రభాతవార్త

:హైదరాబాద్ లో మూడు రోజుల పాటు జరుగుతున్న భారత్ సమ్మిట్ లో సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర ఐటీ ఇండస్ట్రియల్ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ఇతర మంత్రులు ముఖ్య నాయకులు ఒక్కో సబ్జెక్టు పై ప్రసంగించారని ప్రపంచంలో వస్తున్న అనేక విప్లవాత్మక మార్పుల దృష్ట్యా భవిష్యత్తులో ఏవిధంగా ముందుకు సాగాలనే పలు అంశాలపై నిపుణులచే కూలంకషంగా సమావేశంలో చర్చలు జరుపుతున్నట్లు నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ సమ్మిట్ లో వివిధ దేశాల డెలిగేట్లు భారత్ లోని వివిధ రాష్ట్రాల డెలిగేట్లు పాల్గొన్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

బిర్లా ఓపెన్ మైండ్స్ సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్ - 2026 ప్రారంభం.

ప్రభాత వార్త....కరీంనగర్ రూరల్.నవంబర్ 13:.



. బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్ - 2026 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. నవంబర్ 13 నుంచి 15 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీల్లో దక్షిణ భారతదేశంలోని ఐదు రాష్ట్రాలకు చెందిన 13 బ్రాంచ్‌ల విద్యార్థులు పాల్గొంటున్నారు.ఈ క్రీడా పోటీలను పాఠశాల డైరెక్టర్ దాసరి ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు.మొత్తం 13 క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహిస్తుండగా ఆర్చరీ, చెస్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, స్కేటింగ్, ఫుట్‌బాల్, క్రికెట్, తైక్వాండో, స్విమ్మింగ్ తదితర క్రీడల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.విద్యార్థుల భద్రత కోసం రీతి హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య సహాయం, ప్రథమ చికిత్స సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు, కోచ్‌లు, రిఫరీలు, వాలంటీర్లు కార్యక్రమ నిర్వహణలో పాల్గొంటున్నారు.నవంబర్ 15న ముగియనున్న ఈ క్రీడా వేడుకలో విజేతలకు పతకాలు, ట్రోఫీలు అందజేయడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందించడమే ఈ స్పోర్ట్స్ మీట్ ప్రధాన లక్ష్యమని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

బావుసాయిపేటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

..ప్రభాత వార్త కోనరావుపేట

మండలంలోని బావుసాయిపేట గ్రామంలో ప్రజల రాకపోకలకు, రవాణా సౌకర్యార్థం రూ.9 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా గారు మంగళవారం ప్రారంభించారు.ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతో సీఆర్ఆర్ నిధులతో ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారుఈ ప్రారంభ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మారుపాక సునీత, దువ్వల అక్షయ్, ఆరే సుజాత, ఊరడి రమేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి రాధిక, నేరెళ్ల దేవయ్య, బొడ్డు దేవయ్య, జంగం సంజీవ్, దినాకర్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

....నియోజక వర్గ ఇంచార్జి గృహవేశానికి హాజరైన ఎమ్మెల్యే పై ఆసక్తి కరవాక్యాలు

.వీణవంక, ప్రభాత వార్త:

ఇందిరమ్మ లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హుజూరాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం వీణ వంక మండల కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారురాలైన కొండ కావ్య పవన్ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని గృహ ప్రవేశానికి ఏర్పాట్లు చెయ్యగా దీనికి ముఖ్య అతిథిగా హాజరై ప్రణవ్ లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఎక్కడా అని అడిగే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఈ రోజు తను రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ కాంగ్రెస్ ఇచ్చిందని,ఇందిరమ్మ ఇళ్లు రిబ్బన్ కట్ చేసే సమయములో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కౌశిరెడ్డి చూడాలని కోరారు.పదేళ్ల పాటు ఈ నియోజక వర్గంలో ఒక్క ఇల్లు కేటాయించకుండా లబ్ధిదారులను మభ్య పెట్టారని



అన్నారు.మొదటి విడతతో పాటు రెండవ విడతలో మరిన్ని గృహాలను ఇచ్చి ఆదుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు,మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వావినీల సత్యనారాయణ,సీనియర్ నేతలు సాహెబు హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి,చిన్నాల ఐలయ్య తో పాటు వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుబ్బ మల్లన్న జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన వొడితల ప్రణవ్.

.జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామి వారిని శుక్రవారం హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో వచ్చే నెల నుండి జరిగే మల్లికార్జున స్వామి కళ్యాణం, జాతర పోస్టర్ ను ప్రణవ్ ఆవిష్కరించారు. ఎంతో మహిమ కలిగిన ఈ ఆలయంలో జరిగే జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, జాతరకు సంబంధించి అన్ని ఏర్పాట్లను చేయాలని కమిటీని ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో దుబ్బ మల్లన్న చైర్మెన్ రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొలుగురి సదయ్య, పొనగంటి మల్లయ్య, బొంగోని వీరన్న, దేశిని కోటి, సుంకరి రమేష్, ఒగ్గు రమేష్, ఎగిత అశోక్, రావికంటి రాజు, సలీం, కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం జగిత్యాల డైరెక్టర్ వెంకట్ రెడ్డి.

..జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త;

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని శుక్రవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం జగిత్యాల డైరెక్టర్ డాక్టర్ ఏ వెంకట్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన కేవీకేలో నిర్వహిస్తున్న వర్మీ కంపోస్ట్, వర్మీ వాష్, పశుగ్రాస పంటలు నర్సరీ యూనిట్లను పరిశీలించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న వరి, పత్తి, కంది వివిధ కూరగాయల క్షేత్రాలను సందర్శించి, పంటల సాగు విధానాలు, అవలంబిస్తున్న సాంకేతిక పద్ధతులు కేవీకే ద్వారా రైతులకు అందిస్తున్న సాంకేతిక మార్గదర్శకాలను గురించి తెలుసుకున్నారు.అలాగే, తక్కువ పెట్టుబడితో స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, నేల ఆరోగ్యాన్ని పరిరక్షించే సగుణ పునరుత్పాదక సాంకేతిక విధానం ద్వారా నిర్వహిస్తున్న పరిశీలనా క్షేత్రాన్ని సందర్శించి, ఈ విధానంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించారు. కేవీకే ఆధ్వర్యంలోఅమలవుతున్న ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు లక్ష్యాలు, పురోగతి రైతులకు అందిస్తున్న సాంకేతిక సహకారం గురించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం సగుణ పునరుత్పాదక



సాంకేతిక విధానాలను అవలంబిస్తున్న ఆదర్శ రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి అనుభవాలు,సాధించిన ఫలితాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు ఆవాలు, పెసర, మినుములు, పల్లి, శనగ వంటి పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. తద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు, వాతావరణ మార్పులను తట్టుకునే స్థిరమైన వ్యవసాయ విధానాలను అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కివీకే హెడ్, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్ రావు, కేవీకే శాస్త్రవేత్తలు, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట కాకతీయ జూనియర్ కళాశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

.....విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేష ధారణతో కళాశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠాలను బోధించారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు



బోధించడం సంతోషంగా ఉందని విద్యార్థులు తెలిపారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవిబాబు, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

శనివారం హుజురాబాద్ పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో హుజురాబాద్ టౌన్ ఏఈ ఏం. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా హుజురాబాద్ పట్టణం మొత్తం ఉదయం 9 గంటల నుండి 11:10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని అన్నారు. ప్రజలు కలిగిన అసౌకర్యానికి దృష్టిలో పెట్టుకొని విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి

చందుర్తి: ప్రభాతవార్త

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు. చందుర్తి మండలంలో లింగంపేట. మల్యాల. మర్రిగడ్డ గ్రామాలలోఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లు ఎగోలపు శ్రీనివాస్. గసికంటి ప్రభాకర్. ఏపీఎం కళ్యాణి ప్రజా ప్రతినిధులు. రైతులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



వైభవంగా ప్రారంభమైన గ్రామ దేవతలశోభయాత్ర.

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము లో నీ రెడ్డిపల్లి గ్రామములో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా శుక్రవారం గ్రామదేవతల శోభా యాత్ర వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మహోత్సవ గ్రామాలైన రెడ్డిపల్లి ,కొత్తపల్లి, అచ్చంపల్లి గ్రామాల్లో వేదపండితుల మంత్రిచ్చరణల మధ్య డప్పుచప్పుళ్ల ,కోలాటాల తో భూలక్షి మ్మ, మహాలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ తల్లి ఉత్సవ విగ్రహాల శోభయాత్ర జరుగగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి నీటి తో ఆరగించారు.దీనికి ముందు గోపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి,ఉప సర్పంచ్ ఉయ్యాల రాణి రాజు మాజీ సర్పంచులు సత్యనారాయణ,పోతుల నర్సయ్య,లక్ష్మి భూమయ్య, వార్డు సభ్యులు బండి మహేష్ తో పాటు నాగరాజు, వెంకన్న, శ్రీనివాస్, సుమన్,,సురేష్,అనిల్ తో పాటు కొత్తపల్లి, అచ్చంపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.



వీణవంక , ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం ఐకెపి ఆధ్వర్యములో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెలుగుబాట గ్రామైక్య సంఘం ఏర్పాటు చేయగా,దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై స్థానిక సర్పంచ్ దాసారపు సరోజనతో పాటు పాలక వర్గంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్మి దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో విక్రయించి రైతులు మద్దతు ధరను పొందాలని పిలుపునిచ్చారు.ఇందిరమ్మ గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే.వీణవంక మండల కేంద్రంలో కొండ్ల కావ్య పవన్ నూతనంగా ఇందిరమ్మ గృహాన్ని నిర్మించుకొని శుక్రవారం గృహ ప్రవేశం ఏర్పాటు చేసుకోగా లబ్ధిదారుని ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్థానిక సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ తో పాటు పాలక వర్గం తో కలిసి గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రేణుక తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్,సర్పంచ్ మండల కుమారస్వామి,జమ్మికుంట,వీణవంక మాజీ ప్రజా ప్రతినిధులు,బి ఆర్ ఎస్ నేతలు పాల్గొన్నారు.

కేతు బచావో అభియాన్ పై అవగాహన సదస్సు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము ఎలబాక గ్రామములో శుక్రవారం కేతు బచావో అభియాన్ పై మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యములో రైతులకు అవగాహన సదస్సు జరిగింది .దీనికి ముఖ్య అతిథిగా హాజరైన కెవికె శాస్త్రవేత్త విజయ్ మాట్లాడుతూ రైతులు భూసారాన్ని పరిరక్షించే పంటలు పండించాలని తెలిపారు.పశువుల పెంట,పచ్చిరొట్ట, ఎరువులు వాడి రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని వివరించారు. వరి కొయ్యకాళ్ళు కాల్చడం వలన జరిగే నష్టాలపై వివరించారు.యాసంగిలో విద్యుత్ లభ్యత తక్కువగా ఉంటుందని,అందుకని రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి గణేష్,సర్పంచ్ నల్లగొని సరోజన రాజారాం, ఏఈ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి ఐలోని , విస్తరణాధికారి శ్రావణ్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో కమాన్

కూల్చివేతపై వివరణ ఇవ్వాలి

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై విచారణ జరిపించాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే తీరుపై బీజేపీ నేత పల్లె సదానందం ధ్వజం

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పట్టణానికి చారిత్రక గుర్తింపుగా ఉన్న కమాన్ చౌరస్తాను తొలగించే ముందు ప్రజల అభిప్రాయాలను ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆ నిర్మాణాన్ని కూల్చివేయాల్సిన అవసరం ఏమొచ్చిందో, దాని స్థానంలో ఏం ఏర్పాటు చేయనున్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన చారిత్రక కట్టడాలను ప్రత్యామ్నాయ ప్రణాళిక లేకుండా తొలగించడం అభివృద్ధి కాదని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులోనూ అర్హులైన పేదలకు ప్రాధాన్యత ఇచ్చారా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలు, పక్షపాతం జరిగాయనే ఆరోపణలపై విచారణ చేపట్టి అర్హులైన కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, పథకాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను స్థానిక ఎమ్మెల్యే వివరించడం లేదని ఆరోపించారు. కేంద్రం సహకారాన్ని పక్కనపెట్టి రాష్ట్ర ప్రభుత్వమే అన్ని పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీల అమలు వివరాలను ప్రజల ముందు ఉంచాలని, శ్వేతపత్రం విడుదల చేయడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. ప్రచారానికి పరిమితం కాకుండా ప్రజలకు కనిపించే అభివృద్ధి, పేదలకు న్యాయం చేసే సంక్షేమం అందించాలని సూచించారు. కమాన్ చౌరస్తా కూల్చివేతపై వివరణ ఇవ్వడంతోపాటు ఇందిరమ్మ ఇళ్లపై వచ్చిన ఆరోపణలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి చారిత్రక గుర్తింపు, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు బీజేపీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు సిలువేరు ఓదెలు ముదిరాజ్, భూషణ వేణి శ్రీనివాస్ గౌడ్, శాతరాజు రమేష్, మోర మనోహర్, మంథని కృష్ణ, ముత్యాల సంతోష్, జెట్టి రాజు, బండ కరుణాకర్ పాల్గొన్నారు.



బొగ్గు బ్లాకులు సింగరేణికే ఇవ్వాలి!

ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే తవ్వకాలు అడ్డుకుంటాం

ఏఐటీయూసీ హెచ్చరిక

గోదావరిఖని ,ప్రభాతవార్త: తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని, ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే బొగ్గు తవ్వకాలను అడ్డుకుంటామని ఏఐటీయూసీ నాయకులు హెచ్చరించారు. ప్రైవేటీకరణతో సింగరేణి మనుగడకే ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం భూపాలపల్లిలో జరిగిన యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం సందర్భంగా అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని బొగ్గు సంపదను సింగరేణి ద్వారానే వెలికితీయాలని డిమాండ్ చేశారు.సమ్మె నోటీసు సందర్భంగా అంగీకరించిన మేరకు నెల రోజుల్లో పెండింగ్ డిపెండెంట్లకు నియామక పత్రాలు ఇస్తామని హామీ ఇచ్చి యాజమాన్యం మాట తప్పిందని విమర్శించారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా పెండింగ్‌లో ఉన్న 149 మంది డిపెండెంట్లకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే మారుపేర్ల డిపెండెంట్ల నియామకాలు నిలిచిపోయాయని ఆరోపించారు. మెడికల్ బోర్డును నిలిపివేయకుండా కొనసాగించాలని, దరఖాస్తు చేసుకున్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి అన్‌ఫిట్‌గా ప్రకటించాలని కోరారు. కొన్ని కార్మిక సంఘాలు కోర్టును ఆశ్రయించడం వల్ల ఫ్రక్చర్ సమావేశాలు జరగడం లేదని, దీంతో కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17, 18, 19 తేదీల్లో మూడు రోజులపాటు నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, అవసరమైతే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. సమావేశంలో ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటస్వామి, ఉప ప్రధాన కార్యదర్శులు కే. సారయ్య, వై.వి. రావు, మడ్డి ఎల్లా గౌడ్, కే. వీరభద్రం, ముస్కె సమ్మయ్య, వివిధ బ్రాంచీల కేంద్ర కార్యవర్గ సభ్యులు, బ్రాంచి కార్యదర్శులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



అప్పన్నపేటలో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర)కు చెందిన ఎన్ ఎస్ ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం నిర్వహణకు సంబంధించి పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ ఆరె సంతోష్ కుమార్, జూనియర్ లెక్చరర్ శ్రీనివాస్, జెడ్పీహెచ్ ఎస్ హెడ్‌మాస్టర్ పురుషోత్తం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వార్డు సభ్యులు సైతం సమావేశానికి హాజరయ్యారు. ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమంలో భాగంగా 55 మంది వాలంటీర్లు పాల్గొనగా, ప్రోగ్రామ్ ఆఫీసర్ కే. సదయ్య కార్యక్రమానికి సమన్వయం వహించారు. కళాశాల లెక్చరర్లు సుధీర్, నరసింహరాజు, రవీందర్ రెడ్డి, సదానందం కూడా సమావేశంలో పాల్గొన్నారు.



పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట..

12వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని 12వ వార్డు కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్ అన్నారు. రేషన్ కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలనే ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా శుక్రవారం 12వ వార్డు పరిధిలోని అంగన్వాడీ పాఠశాలలో ఆమె లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రావణి రాకేష్ మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు సహకారంతో పాటు మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, కమిషనర్ టి. రమేష్ సహకారంతో వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మహేష్, జీపీఓ మహేందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు అమిరిశెట్టి తిరుపతి, అమిరిశెట్టి రాకేష్, ఎండీ నయీమ్, దొడ్ల సందీప్, రామాంజనేయ చారి, గిరిధర్, ఎన్. చంద్రశేఖర్, త్రినేష్‌తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



ఘనంగా నాగుల చవితి వేడుకలు

ఆలయాలలో,నాగదేవత పుట్టల వద్ద భక్తుల ప్రత్యేక పూజలు

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల వ్యాప్తంగా నాగుల చవితి పర్వదిన వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. తెల్లవారు జాము నుంచే మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో స్థానిక ఆలయాలకు, నాగదేవత పుట్టల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవత విగ్రహాలకు, పుట్టల వద్ద పాలు పోసి, పండ్లు, పూలు, నైవేద్యాలు సమర్పించి భక్తితో మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఓదెల మండలవ్యాప్తంగా ఆధ్యాత్మిక సందడి నెలకొంది.



నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ చైర్మన్ దాసరి మమతారెడ్డి

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం ఉప్పరపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కనుకుంట్ల సాయిలు కుమార్తె నిశిక, చక్రవర్తిల వివాహ వేడుకకు పెద్దపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకురాలు దాసరి మమతా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్, నాయకులు మ్యాకల వెంకటేష్, గూడూరి కుమార్, కనుకుంట్ల శ్రీధర్, పిడుగు మల్లయ్య, కుమారస్వామి, కుమార్ జేకే తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలి

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలకేంద్రంలోని పాఠశాలకు సక్రమంగా హాజరుకాని విద్యార్థులను తిరిగి బడికి రప్పించేందుకు గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు బడికి సరిగా వెళ్లని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో మాట్లాడి విద్య ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మాట్లాడుతూ.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, పాలు, గుడ్లు, ఉచిత యూనిఫాంలు, పుస్తకాలతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందిస్తోందని తెలిపారు. ఇన్ని సదుపాయాలు కల్పిస్తున్న నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మ పాల్గొని విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

అభినయ శ్రీకి నూతన వస్త్రాలు అందజేత

గోదావరిఖని ,ప్రభాతవార్త:గ్రామానికి చెందిన కమ్మం మమత-దివంగత నాగరాజు దంపతుల కుమార్తె అభినయశ్రీ నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఆకినపల్లి గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్ దంపతులు హాజరై అభినయ శ్రీని ఆశీర్వదించారు. సంప్రదాయబద్ధంగా నూతన వస్త్రాలను అందజేసి, చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



వీనాధరి హైస్కూల్‌లో ఘనంగా విద్యార్థుల అభ్యసన ప్రదర్శన కార్యక్రమం

విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే విద్యార్థుల నైపుణ్యాల ప్రదర్శన వీణాధరి యాజమాన్యం



చొప్పదండి,ప్రభాతవార్త: విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా శక్తి, నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో చొప్పదండిలోని వీనాధరి హైస్కూల్‌లో శుక్రవారం షోకేస్ ఆఫ్ లెర్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ అభ్యసనంలో భాగంగా రూపొందించిన వివిధ వినూత్న ప్రాజెక్టులు, నమూనాలను ప్రదర్శించారు. ముఖ్యంగా సౌరశక్తి, పునరుత్పాదక ఇంధన వనరులు, పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల పునర్వినియోగం వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు తమ ప్రాజెక్టుల పనితీరును, వాటి ఉపయోగాలను తల్లిదండ్రులకు వివరించి తమలోని జ్ఞానాన్ని, సృజనాత్మకతను, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను ప్రదర్శించారు. విద్యార్థుల అభ్యసన ప్రగతిని, వారి ఆలోచనా విధానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు తల్లిదండ్రులకు ఈ కార్యక్రమం మంచి వేదికగా నిలిచింది. విద్యార్థుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు అభినందించారు. పుస్తకాలకే పరిమితం కాకుండా, ప్రయోగాలు, ప్రాజెక్టులు, ఆచరణాత్మక అభ్యసనం ద్వారా విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేయడమే తమ పాఠశాల లక్ష్యమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థులను ప్రోత్స హిస్తూ, వారి ప్రతిభకు తగిన గుర్తింపు అందించడంలో తల్లిదండ్రుల సహకారం ఎంతో ముఖ్యమని పాఠశాల యాజమాన్యం అభిప్రాయపడింది. కలిసికట్టుగా ఉజ్వల భవిష్యత్తును నిర్మిద్దాం అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

అంగన్వాడీ కేంద్రాలలో గిరిజన సంస్కృతి ఆచారాలపై అవగాహన



మల్యాల, ప్రభాతవార్త: గిరిజన స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని తక్కలపల్లి 1వ సెంటర్ ముత్యంపేట 3వ అంగన్వాడి కేంద్రంలో జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా, గిరిజనుల సంస్క్ృతి సాంప్రదాయాలు ఆచారాలు హక్కులపై విద్యార్థుల వేషధారణలో ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి, అనంతరం సంపూర్ణ ఆరోగ్యానికి పోషక విలువలు కలిగిన ఆహారంపై తల్లులకు అవగాహన కల్పించారు, ఈ సంద ర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసాలను కూడా చేపట్టారు, కార్యక్రమంలో తక్కల్లపల్లి అంగన్వాడీ టీచర్ కటకం రజిత, ముత్యంపేట 3 వ సెంటర్ టీచర్ తాళ్ళ శోభారాణి, పాఠశాల ఉపాధ్యాయుడు కిషోర్ పాల్గొన్నారు,

స్వీప్ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన..

క్విజ్ పోటీలుఎంపికైన 6 మండలాల విద్యార్థులు



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల విద్యార్థులకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, క్విజ్ పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఎన్నికల నమో దు అధికారి అశ్విని తనాజీ వాకడే మార్గదర్శకత్వంలో, సహాయ ఎన్ని కల నమోదు అధికారి పి. నవీన్ కుమార్ మరియు నోడల్ అధికారి బి. లక్ష్ మీనారాయణ, నాయబ్ తహసీల్దార్ ఎపిక్ సమన్వయంతో ఈ పోటీలు నిర్వహించారు. సంబంధిత మండల విద్యాశాఖాధికారులు, ఇ ఎల్ సి సమన్వయకర్తలు సహకారం అందించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తదుపరి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. విద్యార్థుల్లో ఎన్నికలపై అవగాహన పెంపొందించడం, ప్రజాస్వామ్య విలువలను తెలియ జేయడం, ఓటరు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరిం చిన అధికారులను, సమన్వయకర్తలను ఇఆర్ఒ అభినందించారు. 6 మండలాల నుండి ఎంపికైన విద్యార్థులు గంగాధర మండలం నుండి వ్యాసరచనలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి పి. వెన్నెల, మైనార్టీ స్కూల్ నుండి మనస్విని, ప్లీజ్ పోటీలలో జూనియర్ కళాశాల నుండి ఇ. వర్ష, మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల నుండి ఎండి సాజా, రామడుగు మండలం నుండి వ్యాసరచన, క్విజ్ పోటీలలో మోడల్ స్కూల్ రామడుగు నుండి సృజన, స్రవంతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వెదిర నుండి మణిదీప్, సాయి కిరణ్, ప్రభుత్వ పాఠశాల రుద్రారం నుండి అర్జున్, చొప్పదండి మండలం నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అర్నకొండ నుంచి రిషిత, పిఎం బాలికల ఉన్నత పాఠశాల నుంచి వైష్ణవి, రాగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి గ్లోరీ విక్టోరియా, టిజిఎంఎస్ రుక్మాపూర్ నుండి సాత్విక, హర్షిత, కేజీబీవీ చొప్పదండి నుంచి కృతిక, బోయిన్పల్లి మండలం నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరద వెల్లి నుండి జెస్సీ, కెజిబివి బోయినపల్లి నుండి విశ్వ శాంతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాన్వాడ నుండి ఆముక్తమాల్యద, అఖిల, కొడిమ్యాల మండలం నుండి టిజిఎంఎస్ కొడిమ్యాల నుంచి అక్షర, స్పందన, కీర్తన, ప్రసన్న, మల్యాల మండలం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి సాత్విక, మేఘన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటిపల్లి నుంచి ముజఫరుద్దిన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర మల్యాల నుంచి విహ్నేష్ గౌడ్‌లను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.

ఎల్లారెడ్డిపేట ఎస్బిఐ ఎటిఎం చోరీ కేసును చేదించిన పోలీసులు

రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

వివరాలు వెల్లడించిన సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : పలు రాష్ట్రాల్లో ఏటీఎం లే లక్ష్యంగా వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా ను అరెస్టు చేసినట్లు సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి తెలిపారు. ఎల్లారెడ్డిపేట లో జరిగిన ఏటీఎం దొంగల ముఠా అరెస్టు వివరాలను సబ్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం డిఎస్పి నాగేంద్ర చారి వెల్లడించారు. ఈసందర్భంగా డిఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ ఏప్రిల్ 11 తేదీన తెల్లవారుజామున ఎల్లారెడ్డిపేటలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ సమీపంలో ఉన్న ఎస్బిఐ ఎటిఎం గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి, ఏటీఎం యంత్రాన్ని ధ్వంసం చేసి అందులో ఉన్న రూ.6,06,100 నగదును చోరీ చేయడంతో పాటు ఏటీఎం యంత్రాన్ని సైతం ఎత్తుకెళ్లారు.ఈఘటనపై హిటాచీ పేమెంట్స్ సర్వీసెస్ కంపెనీ ఛానల్ మేనేజర్ దాడిగల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాడం జరిగింది అన్నారు .దర్యాప్తులో భాగంగా పోలీసులు సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక, ఇతర శాస్త్రీయ ఆధారాల ఆధారంగా నిందితులను రాజస్థాన్ కి.చెందిన ఏ వన్ బహదూర్ చౌకీదార్ ప్రతబరామ్ బవారీ , ఏ టు.గోపాల్ తేజారామ్ బవారీ లుగా గుర్తించి వారిని అరెస్ట్ చేసి విచారించగా గతంలో రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లో పలు ఏటీఎం చోరీలకు పాల్పడినట్లు విచారణలో తెలపడం జరిగిందన్నారు. నింధితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.ఈకేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఏటీఎం కేంద్రాలు, బ్యాంకులు ఇతర ముఖ్యమైన ప్రదేశాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు సమాచారం అందించాలన్నారు. నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు



చొప్పదండి వార్త



ఓబులాపూర్ గ్రామ అభివృద్ధే నా ధ్యేయం

సర్పంచ్ గ్యాదం కుమార్



మల్యాల, ప్రభాతవార్త; మల్యాల మండలం లోని ఓబులాపూర్ గ్రామ అభివృద్ధి తన ధ్యేయమని సర్పంచ్ గ్యాదం కుమార్ ప్రభాత వార్తతో అన్నారు, తనపై నమ్మకంతో గెలిపిం చిన ప్రజల ఆశలను వమ్ము చేయకుండా, ప్రజలకు అందుబాటులో ఉంటూ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారం, గ్రామ ప్రజల భాగస్వామ్యం తో గ్రామ లోగల సమస్యల పరిష్కారం తోపాటు, గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు, గ్రామ అభివృద్ధి విషయంలో ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా వాటిని ఎదుర్కొని ప్రజలకు, గ్రామా భివృద్ధి కోసం పని చేస్తానన్నారు, తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు సర్పంచ్ గా న్యాయం చేయడమే తన ధర్మమని ఆయన అన్నారు, ప్రజలందరి భాగస్వామ్యం తో అభివృద్ధికి అడుగులు వేస్తామని, మండలంలో ఆదర్శ గ్రామంగా ఓబులాపూర్ గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు,



శ్రీ కృష్ణవేణి పాఠశాలలో ఎల్‌నినో పై అవగాహన ర్యాలీ

చొప్పదండి,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ కృష్ణవేణి పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎల్‌నినో వల్ల వాతావరణంలో వచ్చే మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు, వర్షపాతం తగ్గడం, కరువు పరిస్థితులు, నీటి కొరత వంటి అంశాలపై విద్యార్థులు అవగాహన కల్పించారు. నినాదాలు, ప్లకా ర్డులతో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ, వాతావరణ మార్పుల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, నీటిని పొదుపుగా వినియోగించాలని, మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇచ్చారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

పోతారం పాక్స్ చైర్మన్ గంగాధర్

మల్యాల ,ప్రభాతవార్త: రైతులు వరి ధాన్యాన్ని సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలోని విక్రయించి ప్రభుత్వ అందజేస్తున్న మద్దతు ధర పొందాలని పోతారం సింగిల్ విండో చైర్మన్ కొల్లూరి గంగాధర్ కోరారు, శుక్రవారం మండలంలోని రాంపూర్ లో పోతారం సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు, కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ బద్దం సంధ్య తిరుపతిరెడ్డి, విండో ఉపాధ్యక్షులు నల్ల వసంత తిరుపతిరెడ్డి, వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నూక పల్లి సర్పంచ్ శ్రీనివాస్, డైరెక్టర్లు రమేష్, మనోహర్, మనోహర్ రెడ్డి, భూమక్క ,లచ్చిరెడ్డి, తిరుపతి తోపాటు సింగల్ విండో సీఈవో గంగాధర్ పాల్గొన్నారు,



శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతులకు మెరుగైన ఆదాయం

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మూడపల్లి లో వ్యవసాయ సదస్సు

చందుర్తి: ప్రభాతవార్త

శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం జిల్లా చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం వేములవాడ, బాబు జగ్జీవన్ రామ్ సిరిసిల్ల, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల పొలాస వారి ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు..ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ ప్రదర్శన స్టాళ్లను ఆది శ్రీనివాస్ సందర్శించి, వాటిలో ప్రదర్శించిన ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాగు విధానాలు, పంటల మార్పిడి, నేల సార పరీక్షలు, రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భూమితో అనుబంధం కలిగి వ్యవసాయ, వెటర్నరీ విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తులో రైతులకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, నేల స్వభావం, నేల సారాన్ని పరిశీలించి ఏ భూమిలో ఏ పంట సాగు చేస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందో అవగాహన కల్పించాలని సూచించారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత



ఇస్తోందని, ఇప్పటికే రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేసి రైతులకు అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల సాగులో ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని ప్రభుత్వం సూచిస్తోందన్నారు.రైతులకు నేల సార పరీక్షలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, శాస్త్రీయ పద్ధతుల్లో పంటల ఎంపిక, పంటల మార్పిడి, ఆయిల్‌పామ్ వంటి వాణిజ్య పంటల సాగుపై అవగాహన కల్పించడం ద్వారా రైతుల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి జిల్లాలో రైతు విద్యా కేంద్రాల ఏర్పాటు ద్వారా వ్యవసాయ పరిశోధనలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు చేరువ కావాలన్నది ప్రభుత్వ ఆలోచన అని వివరించారు.విద్యార్థులు కళాశాలల్లో నేర్చుకున్న విద్యతో పాటు క్షేత్రస్థాయిలో రైతుల నుంచి పొందిన అనుభవాన్ని భవిష్యత్తులో ఉపయోగించుకొని వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కృషి చేయాలని ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి. ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి. సింగిల్ విండో చైర్మన్ లు గసికంటి ప్రభాకర్. ఏగోలపు శ్రీనివాస్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం రైతుల పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ కటకం మల్లేశం

చందుర్తి : ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని బండపల్లి గ్రామ సర్పంచ్ కటకం మల్లేశం అన్నారు.చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్వాడి మొదటి కేంద్రంలో అన్నప్రాసన. అక్షరాభ్యాసం కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. అంగన్వాడి రెండవ కేంద్రంలో ఆరోగ్య లక్షి మ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి కటకం మల్లేశం హాజరయ్యారు. చిన్నారులకు అక్షరాభ్యాసం.అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను చిన్నారులు. గర్భవతులు. బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు బుర్ర రేణుక. న్యాత పద్మ. గసికంటి రేణుక పంచాయతీ కార్యదర్శి పర్శరాములు. ప్రధానోపాధ్యాయులు ఆనంద రెడ్డి. అనిల్ రావు వార్డు సభ్యులు లింగంపల్లి బాబు ఆశా కార్యకర్త వసంత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

వన్నెల మమత రమణారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సింగిల్ విండో చైర్ పర్సన్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలుపరుస్తూ ముందుకు వెళ్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరెం సింగిల్ విండో చైర్మన్ వన్నెల మమత రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో వేలాది కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఉన్న రోజుల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పాలు, పప్పులు ఎక్కడ

ప్రభుత్వానికి పట్టదా చిన్నారుల పౌష్టికాహారం!

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో గత నెల రోజులుగా పాలు, పప్పుల సరఫరా నిలిచిపోవడంతో ప్రభుత్వ లక్ష్యం క్షేత్రస్థాయిలో ఎంతవరకు అమలవుతోందన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.ప్రతినెలా అంగన్‌వాడీ కేంద్రాలకు అందాల్సిన నిత్యావసర సరుకులు సకాలంలో చేరకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నారులకు అందించాల్సిన పాలు, పౌష్టికాహారంలో కీలకమైన పప్పులు అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాల్సిన కేంద్రాల్లోనే సరుకుల కొరత ఏర్పడితే వారి ఆరోగ్య అవసరాలు ఎలా తీరుతాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ప్రభుత్వం ఒకవైపు మహిళలు, చిన్నారుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతుండగా, మరోవైపు నెల రోజులుగా పాలు, పప్పులు సరఫరా కాకపోవడానికి కారణాలేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సరఫరా వ్యవస్థలో సమస్య ఉందా? నిధుల కొరతా? లేక సంబంధిత శాఖ అధికారుల నిరక్ష్యమ్లా? అన్నది తేలాల్సి ఉంది.నెల రోజులుగా సరుకులు అందకపోతే సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారు? అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకులు సరఫరా చేయాల్సిన బాధ్యత ఎవరిది? సమస్య అధికారుల దృష్టికి వెళ్లలేదా? వెళ్లినా ఎందుకు పరిష్కరించలేదు? పౌష్టికాహారం అందాల్సిన చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎందుకు చేయడం లేదు?ప్రభుత్వం పౌష్టికాహార పథకాల అమలుకు నిధులు కేటాయిస్తున్నప్పుడు, ఆ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత కూడా అధికారులపై లేదా? క్షేత్రస్థాయిలో సరుకుల కొరత ఉంటే పథకాల అమలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నట్లే కాదా?ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందిస్తారా? అంగన్‌వాడీ కేంద్రాల్లో నెలకొన్న పాలు, పప్పుల కొరతను వెంటనే పరిష్కరించి, నిరంతర సరఫరాకు చర్యలు తీసుకుంటారా? లేక చిన్నారులు, గర్భిణులు, బాలింతలు మరికొంతకాలం ఎదురుచూడాల్సిందేనా? ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు దీనిపై స్పష్టతనిచ్చి తక్షణ చర్యలు చేపట్టాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



ప్రజల కోరికే మా ప్రాధాన్యం

గ్రామ అభివృద్ధే మా లక్ష్యం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



నీలోజిపల్లి గ్రామ ప్రజల విజ్ఞప్తికి స్పందిస్తూ గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్‌లో మరో కీలక సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చారు.గ్రామంలోని కమ్యూనిటీ హాల్‌లో వివాహాలు, శుభకార్యాలు, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునే సమయంలో గ్రామస్థులకు మినరల్ వాటర్ సౌకర్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో, నీలోజిపల్లి బాలవికాస వాటర్ ప్లాంట్ నుంచి ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేసి కమ్యూనిటీ హాల్‌కు నేరుగా మినరల్ వాటర్ సరఫరా అయ్యేలా నూతన నల్లా సౌకర్యం కల్పించడం కల్పించారు.దీంతో ఇకపై కమ్యూనిటీ హాల్‌లో శుభకార్యాలు నిర్వహించుకునే కుటుంబాలకు బాలవికాస వాటర్ ప్లాంట్ ద్వారా మినరల్ వాటర్ సౌకర్యం అందుబాటులోకి రానుంది. గ్రామ ప్రజలకు అవసరమైన సదుపాయాన్ని గుర్తించి, వారి విజ్ఞప్తి మేరకు ఆచరణలోకి తీసుకురావడం ఈ కార్యక్రమంలోని ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నీలోజిపల్లి బాలవికాస వాటర్ ప్లాంట్ అధ్యక్షుడు ఎర్ర శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, గొనె అనంతరెడ్డి, కొనుకటి చంద్రయ్య, ఆవుల రాములు, సింగిరెడ్డి శంకర్, ఆవుల మల్లయ్య తదితర గ్రామ ప్రముఖులు, పెద్దలు పాల్గొన్నారు.

రైతులు ఎలినో పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని జగ్గారావు పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సుద్దాల మధు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల వ్యవసాయ అధికారి ప్రణీత రెడ్డి మాట్లాడుతూ ఏలినో వాతావరణ పరిస్థితులను అర్థం చేసుకుంటూ రైతులు తగిన విధంగా ప్రభుత్వ వ్యవసాయ శాఖ నిబంధన ప్రకారం పంటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, పంచాయతీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

మహా పాదయాత్రను జయప్రదం చేయండి

సారం పల్లి రాజు బిజెపి జిల్లా నాయకులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగే మహా బీజేపీ పాదయాత్రను జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా నాయకులు సారం పల్లి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహా పాదయాత్రకు బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీబ్, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరవున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఫామ్ ఫండ్ పనులను పరిశీలించిన డి.ఆర్.డి.ఓ

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని కోరెం గ్రామంలో వి బి జి రామ్ కింద జరుగుతున్న ఫామ్ ఫాండ్ పనులను రాజన్న సిరిసిల్ల జిల్లా డిఆర్డిఓ లక్ష్మీనారాయణ పరిశీలించారు. పనులు జరుగుతున్న పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంపుక మాధవి, ఎంపీడీవో శ్రీధర్ , ఉపాధి హామీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరకు ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం
పీఏసీఎస్ , ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త:

రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం తెలిపారు. ముత్తారం మండలంలోని మచ్చుపేట, మైదంబండ, హరిపురం, కేశనపల్లి, ముత్తారం, అడవీ శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి గ్రామాల్లో శుక్రవారం పీఏసీఎస్ , ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. దళారుల వద్దకు వెళ్లి రైతులు నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. రైతును రాజుగా నిలబెట్టడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రైతుల



సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టే ధాన్యాగారంగా ఎదుగుతోందని, రైతులు పండించిన ధాన్యమంతా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూనెటి కృష్ణ, కశిపోజ్జుల చారి, ముత్తారం పీఏసీఎస్ చైర్మన్ యాదగిరి రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుచ్చం రావు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, యువజన మండల అధ్యక్షుడు బక్కతాట్ల వినీత్, గ్రామ శాఖల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ, పీఏసీఎస్ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీ నెలవారీ పాస్‌లతో మరిన్ని ప్రయోజనాలు

టీజీఎస్ ఆర్టీసీ మంథని డిపో మేనేజర్ ఆర్.జ్ఞానేశ్వర్
ఈ నెల 14 నుంచి కొత్త నిబంధనలు అమలు

ముత్తారం, ప్రభాతవార్త:

ప్రయాణికులకు ఆర్థిక భారం తగ్గించి, మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) నెలవారీ సీజన్ టికెట్ల (ఎం ఎస్ టీ)లో కొత్త ప్రయోజనాలను ప్రవేశపెట్టినట్లు మంథని డిపో మేనేజర్ ఆర్.జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నూతన విధానం ఈ నెల 14 నుంచి అమలులోకి వస్తుందని ప్రకటించారు. కొత్త నిబంధనల ప్రకారం నిర్దేశిత మార్గంలో ప్రయాణించేందుకు దూర పరిమితి ఉండదని, టోల్ ఛార్జీలను గతంలో 25 రోజులకు లెక్కించగా, ఇకపై 20 రోజులకు మాత్రమే వసూలు చేస్తారు. డీలక్స్, ఇడీలక్స్ బస్సులకు కూడా నెలవారీ సీజన్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయని, హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ, కరీంనగర్ నగరాల్లో ఆదివారాల్లో పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్ మినహా అన్ని సిటీ బస్సుల్లో ఎంఎస్‌టీ ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. పల్లెవెలుగు ఎం ఎస్ టీ కలిగిన వారు ఎక్స్‌ప్రెస్, ఇఎక్స్‌ప్రెస్ బస్సుల్లో,



ఎక్స్‌ప్రెస్ ఎం ఎస్ టీ ఉన్నవారు డీలక్స్, ఇడీలక్స్ బస్సుల్లో ఒక్కో ప్రయాణానికి అదనంగా రూ.20 చెల్లించి ప్రయాణించే అవకాశం కల్పించారని పేర్కొన్నారు. తెలంగాణలో తమ పాస్‌కు సంబంధించిన మార్గం కాకుండా ఇతర మార్గాల్లో సూపర్ లగ్జరీ, ఆపై సర్వీసుల్లో ప్రాథమిక ఛార్జీపై 10 శాతం రాయితీ పొందవచ్చన్నారు. రెండు నెలల ఎం ఎస్ టీపై అదనంగా 5 రోజులు కలిపి మొత్తం 65 రోజుల గడువు, మూడు నెలల పాస్‌పై 10 రోజులు అదనంగా కలిపి మొత్తం 100 రోజుల గడువు కల్పించారని తెలిపారు. మహిళలకు మరింత వెసులుబాటు కల్పిస్తూ ఎం ఎస్ టీ, టోల్ ఛార్జీలను 20 రోజులకు బదులుగా 15 రోజులకు మాత్రమే లెక్కించనున్నారని తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాలను వినియోగించుకుని సమీపంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ లేదా పాస్ కౌంటర్‌లో నెలవారీ పాస్‌లు పొందాలని డిపో మేనేజర్ కోరారు. వివరాలకు మరిన్ని వివరాలకు 9959225923, 9063152130, 7382825923 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

మంథనిలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ జన్మదిన వేడుకలను శుక్రవారం బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల నూతనంగా నియామకమైన ఓబీసీ మోర్చా పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు బోయిని నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్ ఆదేశాల మేరకు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా బోయిని నారాయణ మాట్లాడుతూ, మంథని నియోజకవర్గంలో బీసీల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారానే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని, రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. బీజేపీ



ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని, బీజేపీ ద్వారానే బీసీల అభ్యున్నతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలో బీసీలు అంతా బీజేపీ వెంట కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, మంథని నియోజకవర్గ కోకన్వీనర్ నాంపల్లి రమేష్, ఓబీసీ మోర్చా మంథని మండల అధ్యక్షులు రేపాక శంకర్, ఓబీసీ మోర్చా మంథని పట్టణ అధ్యక్షులు గుడ్ల గురువేష్, బీజేపీ మాజీ మంథని పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, చిలువేరి సతీష్, బీజేపీ పట్టణ కార్యదర్శి సామల అశోక్, ఆయింటి మల్లేష్, మియాపురం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు పథకంతో పేదల సొంతింటి కల సాకారం

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం
అడవీ శ్రీరాంపూర్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం

ముత్తారం, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పథకంతో పేదల సొంతింటి కల సాకారం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం అన్నారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మూగ కృష్ణకర్-అశ్విని దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, గ్రామ సర్పంచ్ కొట్టే అన్నపూర్ణ ఉపేందర్‌తో కలిసి పాల్గొని గృహ ప్రవేశం చేసిన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని పేర్కొన్నారు. నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం, ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రభుత్వం పేదల కోసం చేపడుతున్న కార్యక్రమాలకు నిదర్శనమని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దేశిని రాజేశం, వార్డు సభ్యులు సాద కోమలతస్వామి, దామ మదన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంథని వార్త



ఘనంగా నాగుల చవితి వేడుకలు

భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు, పండ్లు సమర్పించిన మహిళలు
రామగిరి ప్రభాతవార్త



నాగుల చవితి పర్వదినం వేడుకలు రామగిరి మండలం లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగాసెంటీనరీకాలనీలోని శ్రీ కోదండ రామాలయం వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నాగదేవతకు భక్తితో పూజలు చేశారు.అనంతరం ఆలయ సమీపంలోని పుట్ట వద్ద పాలు, పండ్లు సమర్పించి నాగదేవతను దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మహిళలు ప్రత్యేక పూజలు, నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. నాగుల చవితి వేడుకలతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఏ.ఎం.సీ చైర్మన్ వైనా
రామగిరి ప్రభాతవార్త



ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాని కమాన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్, కల్వచర్ల, బేగంపేట, నవాబుపేట, రాజాపూర్, లద్నాపూర్, ముస్త్యల, గ్రామాలలో సర్పంచులు పల్లె ప్రతిమ పివి రావు, రేండ్ల శారద కుమారస్వామి, రోడ్డ మోనిక కుమార్, వనం రామచంద్రరావు, పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య, సుంకరి మహేందర్, లతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వం ఏడు రకాల సన్నధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తోందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం దొమ్మేటి పద్మ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరామ్, మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి, బేగంపేట ఉపసర్పంచ్ సందెల రేణుక కుమార్, ఖండే పోచం,మట్ట రాజుకుమార్,కొండు అంజన్న,డైరెక్టర్ ప్రవీణ్,కేక్కర్ల స్వరూప,ఐకేపీ సీసీ లు బత్తుల శంకర్,వైనాల బాపు,సి.ఏ కలికోట సువర్ణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో జన జాతీయ గౌరవ దివస్ వేడుకలు

ఆటలు, పాటలు, కథలతో చిన్నారులకు గిరిజన సంస్కృతిపై అవగాహన

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం జన జాతీయ గౌరవ దివస్‌ను పురస్కరించుకుని ఈసీసీఈ డే, కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా 3 నుంచి 6 సంవత్సరాల చిన్నారులకు గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాలు, గిరిజన నాయకుల సేవల గురించి ఆటలు, పాటలు, కథలు, చిత్రలేఖనం ద్వారా అవగాహన కల్పించారు. చిన్నారులను గిరిజనుల సంప్రదాయ దుస్తుల్లో అందంగా అలంకరించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే తల్లులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దల భాగస్వామ్యంతో గిరిజనుల చరిత్ర, సంప్రదాయ ఆహార పదార్థాలు, చిరుధాన్యాలు, పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, చిన్నారుల పోషణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల



ద్వారా చిన్నారుల్లో గిరిజన సంస్కృతి పట్ల గౌరవభావం పెంపొందించడంతో పాటు పోషకాహార ప్రాధాన్యతను వివరించారు.శుద్ధపల్లి మూడవ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

నంచర్ల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించిన విద్యార్థుల

ఎపెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నంచర్ల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు.అనంతరం భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని పిల్లలపై ఆయనకున్న ప్రేమానురాగాలను వివరించారు. అలాగే ప్రముఖ విద్యావేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు, విద్యారంగానికి ఆయన అందించిన కృషిని గుర్తుచేసుకున్నారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తమ అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు మాసం రాజు, ఉపాధ్యాయులు బి. స్వప్న, బి. సబిత, ఎం. సాగర్, గౌతమి, శ్రావ్య, హేమలత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సోనా విత్తనోత్పత్తితో అదనపు ఆదాయం

ధర్మపురి, ప్రభాతవార్త:



తెలంగాణ సోనా వరి విత్తనోత్పత్తి చేపట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందడంతో పాటు నాణ్యమైన విత్తనాలను స్థానికంగా అందుబాటులోకి తీసుకురావచ్చని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం జగిత్యాల కోఆర్డినేటర్ డాక్టర్ తిరుపతి అన్నారు.జైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వరి విత్తనోత్పత్తిపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాబార్డు ఆర్థిక సహకారంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం చేపట్టిన ప్రాజెక్టులో భాగంగా జైన సంఘం ద్వారా ఆర్ఎన్ఆర్ 15048 (తెలంగాణ సోనా) రకం వరి విత్తనోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.నాబార్డు డీడీఎం దిలీప్ చంద్ర మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా విత్తనోత్పత్తికి నాబార్డు ఆర్థిక సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నరేశ్, మండల వ్యవసాయ అధికారి రాజకుమార్, పీఏసీఎస్ డైరెక్టర్లు, పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

మండల టాపర్‌కు రూ.10 వేల ప్రోత్సాహక చెక్ అందజేత

చదువుకో తెలంగాణ కార్యక్రమంలో దండవేణి అక్షిత శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేయూత

పెగడపల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించి, వారి బంగారు భవిష్యత్తుకు ఆర్థిక చేయూత అందించాలనే లక్ష్యంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా 202526 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులకు 536 మార్కులు సాధించి పెగడపల్లి మండల టాపర్‌గా నిలిచిన నామాపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని దండవేణి అక్షితకు రూ.10 వేల ప్రోత్సాహక చెక్కును అందజేశారు.గ్రామ సర్పంచ్ చిర్ర రజితరమణాకర్, మండల విద్యాధికారి సులోచన చేతుల మీదుగా విద్యార్థినికి చెక్కును అందించారు. ఈ సందర్భంగా విద్యార్థినిని అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏఎం నామ్ చంద్రశేఖర్, డీఓ బండారి బీరయ్య, యూఎం డి. శిరీష రాణి, బీడీఈ సాయికృష్ణ, మాజీ ఉప సర్పంచ్ పెద్ది సంతోష్, ఉపాధ్యాయులు నాగభూషణం, సుప్రియ, జ్యోతి, వీరన్న, దేవికారాణి, రుబీనా, పద్మజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదావరి నది హారతి

ధర్మపురి, ప్రభాతవార్త:



కార్తీక మాసం సందర్భంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోదావరి నది హారతి కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు ప్రత్యేక పూజలు, దీప సమర్పణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శారదా మహిళా మండలి, వాసవి మహిళా మండలి, కరీంనగర్ తిరుమల సేవా గ్రూప్, పెద్దపల్లి శ్రీవల్లి సేవా గ్రూప్ సభ్యులు, దేవస్థానం అర్చకులు, భక్తులు స్వామివారి ఆలయం నుంచి మేళతాళాలు, హరినామ సంకీర్తనలతో గోదావరి నది వరకు ఊరేగింపుగా చేరుకున్నారు. అనంతరం నదీ తీరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోదావరిలో దీపాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ అల్వాల శ్రీనివాస్, మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు జక్కు రవీందర్, కౌన్సిలర్ జక్కు పద్మ, వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, మహిళా మండళ్ల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు కీలకమైనవి

మండల విద్యాధికారి మోహన్ రెడ్డి

బుగ్గారం ప్రభాతవార్త



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఎంతో కీలకమైనవి మండల విద్యాధికారి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల ద్వారా విద్యార్థులకు ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల వ్యవస్థపై అవగాహన పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ప్రేరణ కలుగుతుందని అన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ధర్మపురి నియోజకవర్గ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. మండల స్థాయి వ్యాసరచన పోటీలలో శ్రీ నిత్య (జెడ్ పి హెచ్ ఎస్ బుగ్గారం) ప్రథమ, నిధిత్య (జడ్పిహెచ్ఎస్ వెలుగొండ) ద్వితీయ స్థానాలు సాధించగా, క్విజ్ లో రిశ్వంత్ (జడ్పిహెచ్ఎస్ బుగ్గారం) ప్రథమ, పావని (జెడ్ పి హెచ్ ఎస్ సిరికొండ) ద్వితీయ స్థానాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి అర్ పి పురుషోత్తం, ఉపాధ్యాయులు కొమురయ్య, కృష్ణకుమారి, లచ్చయ్య, మనోహర్, శ్రీనివాస్, కిరణ్, చంద్రశేఖర్, ప్రవీణ్ వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

నాగమయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు

ధర్మపురి, ప్రభాతవార్త:



కార్తీక మాసం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ధర్మపురిలోని నాగమయ్య దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు కొరిడె చంద్రశేఖర్ శర్మ,కొరిడెరఘునాథశర్మల ఆధ్వర్యంలో నాగదేవతకు అభిషేకాలు ,అర్చనలు నిర్వహించారు. అనంతరం పసుపు, కుంకుమ ,పూలతో నాగదేవతను అలంకరించి దీపారాధన చేశారు. అలాగే వివిధ రకాల ఫలాలతో నైవేద్యాలను సమర్పించారు. భక్తులు తమ కుటుంబాల ఆయురా రోగ్యాలు, సుఖసంతోషాలు, సంతాన క్షేమం కోసం నాగదేవతను ప్రార్థించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు

వెల్గటూర్‌లో ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం

వెల్గటూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో శుక్రవారం జుతీబి ళితిలీ బి పథకంలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ బండమీది కవిత అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ రాజు, ఏపీఓ అనిల్ పాల్గొని ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ గంద్ర ప్రతాప్ రావు, వార్డు సభ్యులు గుండాటి సందీప్ రెడ్డి, రంగు సుజాత, కస్తూరి సుమలత, గుమ్ముల లక్ష్మి, ఎనగందుల నరేష్, టీఏ, ఎఫ్ఏ రమేష్, కారోబార్ సతీష్, సాయి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పకడ్బందీగా అమలుకు కార్యాచరణ

గ్రామాలు, వార్డుల వారీగా దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు.

ఒక్క కుటుంబం కూడా మిస్ కాకుండా చూడాలి..

అధికారులకు కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం.

కరీంనగర్, ప్రభాతవార్త : కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచే సంపాదనపరుడిని కోల్పోయినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలవాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని కరీంనగర్ జిల్లాలో అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా రూ.5 లక్షల జీవిత బీమా భరోసా అందేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక (గుడ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్) రూపొందించాలని సూచించారు. గ్రామాల వారీగా, పట్టణాల్లో వార్డుల వారీగా దరఖాస్తుల స్వీకరణకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకం లక్ష్యాలు, అమలు విధానం, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, అర్హతలు, దరఖాస్తు విధానం, అవసరమైన వివరాలు, నిబంధనలను ముందుగానే తెలియజేయాలని సూచించారు.ప్రతి గ్రామపంచాయతీ, పట్టణ వార్డుల్లో ప్రజలకు దరఖాస్తు ప్రక్రియలో సహకరించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు



చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు, జీపీలు, ఇతర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పథకం ప్రారంభానికి ఒకటి రెండు రోజుల ముందే గ్రామాలు, వార్డుల్లో దండోరా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ నెల 19 నుంచి పథకం ప్రారంభం కానున్న నేపథ్యంలో నవంబర్ 20 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు తమ పరిధిలోని మండలాలు, గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించి అమలును పర్యవేక్షించాలని సూచించారు.ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించడం తోపాటు ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతతో పనిచేయాలని, అర్హులైన ఒక్క కుటుంబం కూడా పథకం పరిధి నుంచి తప్పిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జెడ్పీ సీఈవో శ్రీనివాస్, డీపీవో జగదీశ్వర్, డీఆర్‌డీవో గీత, ఎల్‌డీఎం ఉమాశంకర్, ఇన్‌చార్జి సీపీవో కిషన్‌రావు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాజమంతా కదలాలి

డ్రగ్స్ రహిత పెద్దపల్లి కోసం అందరూ కృషి చేయాలి

సీపీ అంబర్ కిషోర్ ఝా

నందన గార్డెన్స్‌లో విద్యార్థులు, యువతకు అవగాహన కార్యక్రమం

పెద్దపల్లి, ప్రభాతవార్త: డ్రగ్స్ రహిత పెద్దపల్లి నిర్మాణం పోలీసులతోనే సాధ్యం కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. నిషా ముక్త్ భారత్, ఆపరేషన్ పరివర్తన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పెద్దపల్లి జోన్ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని నందన గార్డెన్స్‌లో విద్యార్థులు, యువతకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీపీ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ శాఖ చేస్తున్న సూచనలు, విజ్ఞప్తులను



యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ..

రూ.10 లక్షల నిధులతో నిర్మాణ పనులకు శ్రీకారం..

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణరావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: సుల్తానాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 7వ వార్డులో యాదవ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు భూమి పూజ చేశారు. రూ.10 లక్షల నిధులతో చేపట్టనున్న ఈ నిర్మాణ పనులకు స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేసి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా స్థానిక యాదవ సోదరులకు సామాజిక, సామూహిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సౌకర్యం కలగనుంది. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రజాప్రతినిధులు, యాదవ సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు మహిళలు పాల్గొన్నారు.



వినేందుకు కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ తన జీవిత అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ వారికి మంచి మార్గదర్శకత్వం అందించడం ప్రశంసనీయమన్నారు. సమాజంలో గుర్తింపు, ప్రభావం కలిగిన వ్యక్తులు తమ ప్రవర్తనతో ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచి వారిని మంచి దారిలో నడిపించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, ఎస్ ఐ రాజశేఖర్, రూరల్ ఎస్ ఐ మధుకర్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

బాలలే రేపటి సమాజ నిర్మాతలు....

చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ..



సుల్తానాబాద్, ప్రభాతవార్త: బాలలే రేపటి సమాజ నిర్మాతలని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ అన్నారు. పట్టణంలోని స్వప్న కాలనీలో గల ఇండియన్ పబ్లిక్ పాఠశాల లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటపాటలు, రంగవల్లులతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ.. బాలలే దేశానికి విలువైన సంపద అని, నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ, సృజనాత్మకత దాగి ఉంటాయని, వాటిని గుర్తించి ప్రోత్సహిం చినప్పుడే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ తల్లిదండ్రులకు, ఉపాధ్యా యులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురా వాలని ఆకాంక్షించారు.బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఆటపా టలు, వివిధ కార్యక్రమాలతో సందడి చేశారు. విద్యార్థుల ఆనందోత్సాహాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనా రాయణ, సతీష్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



కొండగట్టులో చందనోత్సవానికి రావాలని అసెంబ్లీ స్పీకర్‌కు ఆహ్వానం

మల్యాల, ప్రభాతవార్త;

ప్రముఖ పుణ్యక్షేతం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం నో ఈనెల 15 నుండి 20 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్న చందనోత్సవం సంప్రోక్షణ కార్యక్రమాలకు హాజరుకావాలని ఆలయ ఈవో అంజనారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు శుక్రవారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను క్యాంపు కార్యాలయం వికారాబాద్ లో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు, కార్యక్రమంలో కొండగట్టు ఆలయ సూపరిండెంట్ సునీల్, వేద పండితులు రాజేశ్వర శర్మ, ఉప ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ పాల్గొన్నారు,

రైతులకు ప్రత్యామ్నాయ సాగుపై అవగాహన కల్పించాలి

రబీ ప్రణాళికలో నీటి వనరులకు అనుగుణంగా పంటల ఎంపిక

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రైతులు నీటి కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా రబీ 202627 సాగు ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు సూచించారు. ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున వరికి బదులుగా ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని, సూక్ష్మ సేద్య విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ రంగంతో పాటు విద్య, భూసేకరణ, వీధి కుక్కల సమస్య, పీబీజీఆర్ఏఎంజీ పనులపై ఆయన అధికారులతో చర్చించారు. పెద్దపల్లి నుంచి కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ శ్రీరాములు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పంటల మార్పిడి, ఖరీఫ్ ఉత్పాదకత పెంపు, రైతు ఐడీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకోవాలని సీఎస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రత్యామ్నాయ పంటల సాగుతో కలిగే ప్రయోజనాలు, అందుబాటులో ఉన్న ప్రోత్సాహకాలను రైతులకు తెలియజేయాలని సూచించారు. ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేసే ధాన్యానికి కూడా రైతులకు కనీస మద్దతు ధర, క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రయోజనం అందేలా పర్యవేక్షించాలని చెప్పారు. మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యం అమ్మే పరిస్థితి రాకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసి రైతుల వివరాల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యాశాఖ సమీక్షలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు కనీసం 90 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎఫ్ఆర్ఎస్ విధానంలో ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరును కూడా పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధ్యాయుల క్రమబద్ధమైన హాజరు విద్యార్థుల పాఠశాల హాజరుపై ప్రభావం చూపుతుందని పేర్కొంటూ, పాఠశాలల వారీగా వివరాలను నిరంతరం పరిశీలించాలని సూచించారు. ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ డిజిటల్ అభ్యసన వేదికల సహాయంతో విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలని చెప్పారు. రూసా 2.0, పీఎం ఉషా పథకాల కింద 41 పనులు మంజూరవగా 8 పూర్తయ్యాయని, 33 పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పథకాల నిధుల్లో 41 శాతం మాత్రమే వినియోగించడంపై దృష్టి సారించి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. రాష్ట్రంలో రూ.11 వేల కోట్లతో నిర్మిస్తున్న 87 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల కోసం ఇప్పటివరకు రూ.625 కోట్లు వెచ్చించినట్లు వివరించారు. నిర్మాణాల పురోగతిని కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, రూ.1,108 కోట్లతో మంజూరైన 115 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల పనులు ప్రారంభమయ్యేలా చూడాలని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, ఇందుకోసం కలెక్టర్ల వద్ద నిధులు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి అదనపు నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వీధి కుక్కల నియంత్రణకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలని, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి రద్దీ ప్రదేశాల్లో గుర్తించిన కుక్కలను నిబంధనల ప్రకారం పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు.

అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సొంత ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ



ఇల్లు అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి రమేష్, నుస్తులాపూర్ సింగిల్ విండో చైర్మన్, మోరపల్లి రమణారెడ్డి, పోలు రమేష్, రాము, నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మాచర్ల అంజయ్య, ఆవుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

యూకేలో ఫార్మసీ రంగంలో విస్తృత ఉద్యోగ అవకాశాలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

స్థానిక వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో గురువారం కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన ప్రముఖ ఇండిపెండెంట్ ప్రిస్క్రైబర్, ఫార్మసిస్ట్ సాయి బాబు నర్ర ముఖ్య అతిథిగా పాల్గొని ఫార్మసీ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూకే ఆరోగ్య రంగంలో కమ్యూనిటీ ఫార్మసిస్టుల పాత్ర అత్యంత కీలకమని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఫార్మసిస్టులు ముఖ్యమైన బాధ్యత నిర్వహిస్తున్నారని వివరించారు. ఫార్మసీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు యూకేలో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలు, కెరీర్ ఎదుగుదల, విదేశాల్లో స్థిరపడేందుకు అవసరమైన అర్హతలు, అనుసరించాల్సిన ప్రణాళికలను వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే విద్యార్థులు విద్యతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వృత్తిపరమైన



పరిజ్ఞానం, ఆధునిక వైద్య విధానాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విదేశాల్లో కెరీర్ ప్రారంభించాలనుకునే విద్యార్థులతో ముఖాముఖి చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సదస్సు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు అంతర్జాతీయ అవకాశాలపై అవగాహన కల్పించింది. పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు వినోద్, సీహెచ్ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

రైతుల సమస్యలపై రసమయి సమరశంఖం

మృత రైతు కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి..
ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలి

గన్నేరువరం, ప్రభాత వార్త:

రైతుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రైతులు అప్పుల బాధతో ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. శుక్రవారం గన్నేరువరం మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అప్పుల బాధతో మృతిచెందిన రైతు గంగు రాజయ్య కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించకపోవడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు బీమా ద్వారా రైతు కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించామని గుర్తుచేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభోత్సవాలకే పరిమితం చేయకుండా కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. మిల్లుల కేటాయింపులు, కాంటాలు, ధాన్యం తరలింపులో జాప్యం కారణంగా రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తున్నారని అన్నారు. ఏ కేంద్రానికి ఏ



మిల్లును కేటాయించారో వెంటనే ప్రకటించి ధాన్యం కొనుగోళ్లను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆరుతడి పంటలు సాగు చేస్తున్న రైతులకు ప్రాజెక్టుల నుంచి వెంటనే సాగునీరు విడుదల చేయాలని, వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జంగపల్లి వరకు మాత్రమే పనులు చేపట్టి నిలిపివేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పొత్తూరు వరకు రోడ్డు నిర్మాణం పూర్తయ్యేంత వరకు టీఆర్ఎస్ శ్రేణుల పోరాటం కొనసాగుతుందని, ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు గంప వెంకన్న, నాయకులు పుల్లేల్ల లక్ష్మణ్, న్యాత సుధాకర్, రవి, మీసాల ప్రభాకర్, సమ్మెట అనిల్, జక్కనపల్లి సత్తయ్య, నూకల చింటూ, నూకల తిరుపతి, ఇట్టావేణి నాగరాజు తదితరులతో పాటు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్‌షిప్ యం జేపీ ఎల్ యం డి కాలనీ కైవసం

తిమ్మాపూర్, నవంబర్ 13:

విజయం అనేది అదృష్టంతో వచ్చేది కాదు.. నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదల, సమష్టి కృషితో సాధించేది అని తిమ్మాపూర్ బాలికలు మరోసారి నిరూపించారు. ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-17 క్రీడా పోటీల్లో తమ అద్భుత ఆటతీరుతో ప్రత్యర్థులకు గట్టి పోటీనిస్తూ ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకొని విజయపతాకాన్ని ఎగురవేశారు. బాలికల ఈ విజయం విద్యా, క్రీడా రంగాల్లో ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. ఎంజేపీటీబీసీరెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టెన్నికాయిట్ తదితర విభాగాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి పోటీలోనూ గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగిన విద్యార్థినులు తమ ప్రతిభ, క్రీడాస్ఫూర్తితో ఆకట్టుకున్నారు. ఈ పోటీల్లో ఎంజేపీటీబీసీర్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల, ఎల్ యం డి కాలనీ, కరీంనగర్ విద్యార్థినులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను సాధించి సత్తా చాటారు. క్రీడలే కాదు.. వ్యక్తిత్వ వికాసానికి పునాది! ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సరిత, ఆర్ సీ ఓ అంజలి మాట్లాడుతూ గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడల్లో పాల్గొనడం విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, ఐకమత్యాన్ని



పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ విజయం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలకు నాంది కావాలని ఆకాంక్షించారు. చాంపియన్ షిప్ సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, సరితా, ఆర్ సీ ఓ అంజలీ అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు సుమతి, అఖిల, శారదతో పాటు ఉపాధ్యాయులు బృందం తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం దర్యాపూర్ గ్రామానికి చెందిన దొడ్ల ఓదెమ్మ, కేశనపల్లి గ్రామానికి చెందిన నాగుల మొగిలి ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం పరామర్శించారు. ముందుగా మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నూనె కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు తిత్తుల శ్రీనివాస్, గాదం శ్రీనివాస్ తదితరులున్నారు.

భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని అన్ని గ్రామాల్లో నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా గ్రామాల్లోని నాగదేవత విగ్రహాలు, పుట్టల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు, కుంకుమ, పూలతో నైవేద్యాలు సమర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాలు, నాగదేవత క్షేత్రాలకు చేరుకున్న మహిళలు సంప్రదాయ పద్ధతిలో పూజలు చేసి పుట్టలకు పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. నాగదేవతను ఆరాధిస్తూ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆయా ప్రాంతాలు సందడిగా మారాయి.

నిధులు కోసం మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపట్టాల్సిన 5 ముఖ్యమైన పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గౌతమేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు గుండా రాజు, రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గోదావరి పుష్కర ఘాటు వద్ద భారీ శివుని విగ్రహ ఏర్పాటు, మంథని గోదావరి పుష్కర ఘాటుకు మాజీ స్పీకర్ పేరు నామకరణం చేయుట, బోయినిపేటలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, బోయినిపేట లక్ష్మీ నృసింహ దేవర ఆలయానికి కాంపౌండ్ వాల్ నిర్మాణం, బోయినిపేటలో పట్టణ దవాఖానాకు భవన నిర్మాణం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా గుండా రాజు మాట్లాడుతూ, మంథని గోదావరి పుష్కర ఘాటును ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, బోయినిపేటలో తాగునీటి, వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్దతు ధర

సన్నాలకు 500 బోనస్
సర్పంచ్ ఇల్లందుల సంజీవ్



రామగిరి ప్రభాతవార్త

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని ఆదివారం పేట గ్రామ సర్పంచ్ ఇల్లందుల సంజీవ్, ముత్తారం సింగిల్ విండో వైస్ చైర్మన్ ఏలువాక కొమురయ్య అన్నారు. శుక్రవారం రామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని వారుప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏడు రకాల సన్నాలకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని రైతులు అరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పొద్దుపెది రమణారెడ్డి గుజ్జ గోపాలరావు గిరి వీరేందర్ కొంకటి మల్లయ్య, పార్వతి ముత్తారం పిఎసిఎస్ సి ఓ దాసరి ప్రసాద్, మాజీ సర్పంచ్ కన్నూరు శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ అట్టే తిరుపతి రెడ్డి ,మైదాం ఓదెలు, కళ్ళెం గణపతి రెడ్డి, కన్నూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓసీపీ1 బేస్ వర్క్‌షాప్‌లో మెయింటెనెన్స్ సెక్షన్‌ను యథావిధిగాకొనసాగించాలి

టీబీజీకేఎస్ నాయకుల డిమాండ్

జిఎం సుంకర మధుసూదన్‌కు వినతిపత్రం అందజేత

రామగిరి ప్రభాతవార్త



రామగుండం ఆర్ జి త్రీ పరిధిలోని (ఓసీపీ1) బేస్ వర్క్‌షాప్‌లో సెక్షన్ల కుదింపులో భాగంగా ఇటీవల తొలగించిన మెయింటెనెన్స్ సెక్షన్‌ను తక్షణమే పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సంఘం ఆర్ జి త్రీ ఏపీఏ ఏరియా ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో నాయకులు జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బేస్ వర్క్‌షాప్‌లో ఎంతో కీలకమైన మెయింటెనెన్స్ సెక్షన్‌ను నిలిపివేసి, అందులో పనిచేస్తున్న కార్మికులను ఇతర విభాగాలలో విలీనం చేయడం (బదిలీ చేయడం) వల్ల భారీ యంత్రాల (మెషినరీ) నిర్వహణ సక్రమంగా జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పి వంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కార్మికుల ఆరోగ్య పరిస్థితులను మానవతా దృక్పథంతో పరిగణనలోకి తీసుకుని యాజమాన్యం వారిని ఈ సెక్షన్‌లో నియమించిందని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు అకస్మాత్తుగా ఆ సెక్షన్‌ను ఎత్తివేసి, వారిని కఠినమైన పనులు ఉండే ఇతర విభాగాలకు బదిలీ చేయడంతో కార్మికులు శారీరకంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రాజెక్టులో బొగ్గు ఉత్పత్తి నిరంతరాయంగా సాగాలంటే డంపర్లు మరియు ఇతర భారీ యంత్రాల మరమ్మతులు త్వరితగతిన పూర్తయి అవి అందుబాటులోకి రావడం ఎంతో అవసరమని నాయకులు స్పష్టం చేశారు. దీనికోసం మెయింటెనెన్స్ విభాగంలో సుదీర్ఘ అనుభవం గల కార్మికులను తిరిగి ఇదే సెక్షన్‌లో కొనసాగించడం వల్ల యంత్రాల మరమ్మతులు వేగవంతమై, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సులభంగా అధిగమించే అవకాశం ఉంటుందని జీఎంకు వివరించారు.కావున, కార్మికుల ఆరోగ్య ప్రయోజనాలను, బేస్ వర్క్‌షాప్ కార్యకలాపాలు సజావుగా సాగడాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులకు తక్షణమే తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. తొలగించిన మెయింటెనెన్స్ సెక్షన్‌ను యథావిధిగా కొనసాగించి, బదిలీ అయిన కార్మికులను తిరిగి అదే విభాగంలో నియమించాలని వారు జీఎం సుంకర మధుసూదన్‌కు వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు దేవ శ్రీనివాస్, ఈసంపల్లి రమేష్, రమ్య రెడ్డి, షరీఫ్ ఉద్దీన్, భోగం పూర్ణాకర్, హరికిషన్, పోతరాజు రవి, సైండ్ల సత్యనారాయణ, కేశవరావు, బుద్దె ఉదయ్, బండి బాబురావు, అభిలాష్, కూతాటి వెంకటయ్య, ప్రదీప్, రామకృష్ణ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

మంథని రూరల్ ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులతో పాటు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రెస్ అకాడమీ ద్వారా అందిస్తున్న ఆర్థిక పరిహారాన్ని పెంచడంతో పాటు జర్నలిస్టుల కుటుంబాలకు అందించే పెన్షన్‌ను కూడా పెంచాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇటీవల మంథనికి చెందిన సీనియర్ పాత్రికేయుడు పెండ్యాల రామ్ కుమార్ మృతిచెందగా, గురువారం ఆయన కుటుంబాన్ని విరాహత్ అలీ పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం మంథని ప్రెస్ క్లబ్‌ను సందర్శించి పాత్రికేయులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం విరాహత్ అలీ మాట్లాడుతూ.. వర్కింగ్ జర్నలిస్టు ఉద్యమాలకు ఎందరో నాయకులను అందించిన ఘనత మంథని ప్రాంతానిదని కొనియాడారు. నీతి, నిజాయితీతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించే జర్నలిస్టులంతా ఐక్యంగా ముందుకు సాగేందుకు మంథని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రెస్ క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, చేపడుతున్న కార్యకలాపాలు ఇతర ప్రాంతాల్లోని ప్రెస్ క్లబ్బులకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం జర్నలిస్టు ఎవరు? జర్నలిజం అంటే ఏమిటి? అని వెతుక్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, కొందరు మీడియా సంస్థలతో సంబంధం లేకుండా ప్రెస్ క్లబ్బుల పేరుతో గందరగోళం సృష్టిస్తూ జర్నలిజం గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మంచి లక్ష్యంతో, నిబద్ధతతో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులంతా ఏకమై మంథని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం ఆదర్శనీయమన్నారు. భవిష్యత్తులో ప్రెస్ క్లబ్ మరింత పటిష్టంగా ఎదగాలని, సొంత భవన నిర్మాణం కోసం సభ్యులంతా సమష్టిగా కృషి చేయాలని సూచించారు.రాష్ట్రంలో జర్నలిస్టులు వృత్తిపరంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఆరోగ్య భద్రత, సొంత ఇంటి కల నేటికీ నెరవేరని సమస్యలుగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిరంతరం ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం తగిన భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు అందించి, ఇళ్ల స్థలాలు కేటాయించి వారి కుటుంబాలకు భద్రత కల్పించాలని కోరారు. అలాగే విధి నిర్వహణలోనో, ఇతర కారణాలతోనో జర్నలిస్టులు మృతిచెందినప్పుడు వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ప్రెస్ అకాడమీ అందిస్తున్న పరిహారాన్ని పెంచాలని, అర్హులైన జర్నలిస్టుల కుటుంబాలకు అందించే పెన్షన్‌ను గణనీయంగా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించకుండా దశలవారీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు సంఘాల తరఫున ఇప్పటికే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ఉపాధ్యక్షుడు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, కోశాధికారి తగరం రాజు, సహాయ కార్యదర్శి గంధం ఆంజనేయులు, సీనియర్ జర్నలిస్టులు కోమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్, బాసాని సాగర్ తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్మికుడు కుటుంబానికి పరామర్శ



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని మల్కాపూర్ గ్రామంలో తాటి చెట్టు పైనుండి పడి చనిపోయిన గీత కార్మికుడి కుటుంబాన్ని గౌడ సంఘం అధ్యక్షుడు, స్తంభం పల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మడ్లపల్లి తులసి గంగయ్య, తడగొండ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ , గౌడ్ సంఘం జిల్లా కార్యదర్శులు నాగుల సాంబయ్య గౌడ్, బండారి మహేందర్ గౌడ్, మండల కొశాదికారి మెరుపుల గంగాధర్ గౌడ్ , గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు అతికం మునేందర్ గౌడ్ , గౌడ సంఘం నాయకులు బొంగాని శ్రీనివాస్ గౌడ్ , పల్లెర్ల గణేష్ గౌడ్, జాగిరి వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర సలహా దారు గా గంగాధర వెంకట రమణ (తిరుపతి) నియామకం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

తెలంగాణ వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర సలహా దారు గా గంగాధర వెంకట రమణ (తిరుపతి) ను నియమిస్తూ వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ కరీంనగర్ లో ఉత్తర్వులు జారీ చేశారు. సందర్భంగా వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా వార్డు సభ్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని వార్డు సభ్యుల సంఘం ఇచ్చే పిలుపులలో పాల్గొనాలని తెలిపారు. తమ యొక్క నియామకానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ లకు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుముల నవీన్ కుమార్,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మూల కరుణాకర్ గౌడ్ కు , కరీంనగర్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు కామెర తిరుమల , జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీదేవి ,సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి నాగుల సాంబయ్య గౌడ్ కు, రాష్ట్ర అధికార ప్రతినిధి పబ్బ మహేష్ గౌడ్ , సిరిసిల్ల జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గంగాధర గంగ జమున, గౌరవ సలహాదారు గడప కోటేష్ కుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్డు సభ్యుల సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

పేదలకు పెన్షన్ భరోసా!బాలరాజుపల్లిలో లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాల అందజేత

వేములవాడ రూరల్ ప్రభాత వార్త



వేములవాడ రూరల్ మండలంలోని బాలరాజుపల్లె గ్రామంలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ పథకం మంజూరు పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలరాజుపల్లె గ్రామ సర్పంచ్ నేదూరి ప్రేమలత, చెక్కపల్లి గ్రామ సర్పంచ్ అడ్డిక లక్ష్మి , శ్రీనివాస్ రెడ్డి, బాలరాజుపల్లె కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగులు నరసయ్య, వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్, సంఘ స్వామి యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు



చందుర్తి: ప్రభాతవార్త

సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీమ్ సభ్యులు విద్యార్థినిలకు శుక్రవారం అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ సభ్యులు చందుర్తి మండలం లో నర్సింగాపూర్. తిమ్మాపూర్. ఆశీరెడ్డి పల్లి. రామన్నపేట ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కల్పించారు. గుడ్ టచ్.బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో చట్టం, సైబర్ క్రైమ్ ,(1930), ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (ఈ ఆర్ ఎస్ ఎస్) 112 , టీ సేఫ్ , షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని,నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల సిబ్బంది రవి. శ్రీలత, శ్రీనివాస్. ప్రియాంక పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుద్దాల ఆలయంలో ఘనంగా జాతీయ దేవాలయ ప్రవేశ దినోత్సవం.



.ప్రభాత వార్త కోనరావుపేట

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో జాతీయ దేవాలయ ప్రవేశ దినోత్సవాన్ని సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నవంబర్ 12ను పురస్కరించుకుని ఖిదేవుడు అందరివాడు.. దేవాలయం అందరిదిఖి అనే నినాదంతో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రముఖ పిల్లల వైద్యులు, జాతీయ మెడికో ఆర్గనైజేషన్ కార్యదర్శి డా. సురేంద్రబాబు మాట్లాడుతూ.. భగవంతుని దృష్టిలో మానవులందరూ సమానులేనని, కులమతాలకు అతీతంగా అందరూ ఐకమత్యంతో ఉండాలని అన్నారు. 1936 నవంబర్ 12న ట్రావెన్‌కోర్ మహారాజు శ్రీ చితిర తిరునాళ్ బలరామ వర్మ అన్ని హిందూ దేవాలయాల్లో కులాలకతీతంగా ప్రవేశానికి అనుమతిస్తూ చారిత్రాత్మక ప్రకటన చేశారని వివరించారు. ఈ నిర్ణయం దేశ సామాజిక సంస్కరణల చరిత్రలో మైలురాయిగా నిలిచిందన్నారు. సమాజంలో కులాల మధ్య విభేదాలు సృష్టించే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి ఐక్యత, సమైక్యతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక కరీంనగర్ విభాగ్ సహ సంయోజక్ మోర శ్రీనివాస్, సుంకోజి రమేష్ చారి, స్వామి దాసు, ఎర్రోజు శ్రీనివాస్, ఆలయ అర్చకులు మంగళగిరి లక్ష్మణాచార్యులు, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలిఇంటి పరిసరాల లో నీటి నిల్వలు లేకుండా చూడాలి

: జిల్లా వైద్యాధికారి డా. సుజా

గొల్లపల్లి, నవంబర్ 13 (ప్రభాతవార్త):

మండలంలో జ్వరాలు కలవరపెడుతున్న నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఇటీవల డెంగ్యూ జ్వరంతో వది రోజుల వ్యవధిలో ఇద్దరు మృతి చెందిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు ఇళ్ల పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని జిల్లా వైద్యాధికారి డా. సుజాత సూచించారు. ఈ క్రమంలో గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా వైద్యాధికారిణి డా. సుజాత సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స పొందడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని



సూచించారు. అనంతరం కాలనీలోని డ్రైనేజీలను పరిశీలించిన ఆమె, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జ్వరం వచ్చిన వెంటనే వైద్య పరీక్షలు చేయించుకుని తగిన చికిత్స పొందాలని సూచించారు. అనంతరం గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య రికార్డులను పరిశీలించారు. ఆశా కార్యకర్తలతో సమావేశమై గ్రామాల్లో జ్వరాలు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. దోమల నివారణకు ఫాగింగ్ మిషన్ల ద్వారా మందు పిచికారీ చేసేలా గ్రామపంచాయతీలు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్, పీహెచ్సీ వైద్యాధికారి డా. శ్రీకాంత్, ఏఎంవో సత్యనారాయణ, శ్రీధర్, జిల్లా రాపిడ్ రెస్పాన్స్ టీమ్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జన జాతీయ గౌరవ దివస్ వేడుకలు

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వంపై అవగాహ

గొల్లపల్లి, నవంబర్ 13 (ప్రభాతవార్త)

:గోవిందపల్లె గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ నేతృత్వంలో జన జాతీయ గౌరవ దివస్ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, వారసత్వ గొప్పతనాన్ని వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం జన జాతీయ గౌరవ దివస్‌ను పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ స్వామి చిన్నారులకు పండ్లు,



స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాక స్వామి, ఉప సర్పంచ్ కోట అశోక్, గ్రామపంచాయతీ ప్రతినిధులు, గ్రామస్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పెండింగ్ క్లెయిమ్‌లు వెంటనే మంజూరు చేయాలి

- 50 ఏళ్ల నిండిన కార్మికులకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలి.

.ఏఐటీయూసీ టీఎస్ బిల్డింగ్ , కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జగిత్యాలసమితి డిమాండ్.

.జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ అనుబంధ టీఎస్ బిల్డింగ్ , కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకుముందు పట్టణంలో కార్మికులు భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అనంతరం కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (ఏసీఎల్) సురేందర్ రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు రామిల్ల రాంబాబు, కార్యదర్శి ఏశమేని గణేష్ మాట్లాడుతూ జిల్లాలో భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించి, అర్హులైన కార్మికులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి నెలకు రూ.5,000 పెన్షన్ అందించాలని, కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలని కోరారు.ఏఎల్ఓ కార్యాలయాల వద్ద కొనసాగుతున్న దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని, కార్మికులకు క్యాష్‌లెస్



హాస్పిటలైజేషన్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎస్సీ హెల్త్ సెంటర్ల ద్వారా నిర్వహిస్తున్న హెల్త్ చెకప్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మిక సంక్షేమ బోర్డు నిధులు వృథా కాకుండా కాపాడాలని పేర్కొన్నారు.కార్మిక శాఖ పరిధిలోని సంక్షేమ బోర్డులలో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించిన అగ్రిమెంట్లను రద్దు చేసి, బోర్డు ఆధ్వర్యంలోనే కార్మికులకు క్లెయిమ్‌లను నేరుగా అందజేయాలని కోరారు. ఆధార్, గ్యాప్, ఇతర సర్టిఫికెట్ల పరిశీలన బాధ్యతలను ఏఎల్ఓల పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు రావాల్సిన సంక్షేమ ఫలాలు ఎలాంటి జాప్యం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని రామిల్ల రాంబాబు, ఏశమేని గణేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో. టీ పి ఇ టి ఎఫ్ స్టేట్ జనరల్ సెక్రటరీ ఖాదర్ మొహియుద్దీన్, ఏఐటియూసీ గౌరవ అధ్యక్షుడు సుతారి రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెన్న మహేష్, ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం,ఉపాధ్యక్షుడు ఖాతా వినయ్, మామిడి రాజన్న,ఎండి ఉస్మాన్, కోశాధికారి మాడిశెట్టి కిరణ్ కుమార్,అందే వంశీ,ఎండి సమీర్, బిజినపెల్లి మనోహర్,గాజులవర్తి రమేష్, మరంపల్లి రాజశేఖర్, గని,ఖాతా యాది,దేవేందర్, మజీద్, అంకం రావు తదితరులు పాల్గొన్నారు

నిర్మాణరంగంలో ఉద్యోగ అవకాశాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

:తెలంగాణ ప్రభుత్వ పరిధిలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని నిర్మాణ రంగంలో ఉద్యోగాల భర్తీకి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఎనరోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి బి.సత్యమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవ్ ద్వారా సాధారణ సహాయకులు,షట్టరింగ్ వడ్రంగులు,స్టీల్ ఫిక్సర్లు, మేస్త్రీ విభాగాలలో నియామకాలు చేపట్టనున్నారు.సాధారణ సహాయకులకు నెలకు 1,050 దిర్హామ్‌లు వేతనంతో పాటు ఎలాంటి నైపుణ్య పరీక్ష ఉండదని,మిగిలిన సాంకేతిక విభాగాల వారికి నెలకు 1,350 దిర్హామ్‌లు వేతనంతో పాటు నిబంధనల ప్రకారం అదనపు బోనస్ అందజేయబడుతుందని పేర్కొన్నారు.22 నుండి 42 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని,రెండేళ్ల కాలపరిమితితో కూడిన ఈ ఒప్పందంలో భాగంగా ఎంపికైన వారికి కంపెనీ తరపున ఉచిత విమాన టికెట్,వసతి,రోజుకు మూడు పూటల భోజనం,రవాణా సౌకర్యం కల్పించబడుతుందని వివరించారు.ఆసక్తి గల నిరుద్యోగ యువత ఈ నెల 16వ తేదీన జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని రెండవ అంతస్తు,రూమ్ నెంబర్ 217లో గల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో నిర్వహించబడే ఎనరోల్మెంట్ కార్యక్రమానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

వి బి జి రామ్ జి పథకం ద్వారా పశుగ్రాసాల సాగుకు సూచనలు

జగిత్యాల అగ్రికల్చర్ ప్రభాతవార్త

వి బిజి రాంజీ పథకం ధర భూమి నీటి వసతు ఉన్న రైతుల ఒక ఎకరంలో పశుగ్రాసం సాగు చేసుకోవడానికి 14 వేల రూపాయలు చెల్లించడానికి సిద్ధంగా ఉంది ఈ మేరకు పూర్తి వివరాలకై స్థానిక పశువైద్యాధికారి కానీ గ్రామపంచాయతీ కార్యదర్శి కానీ ఫీల్డ్ అసిస్టెంటను సంప్రదించి రైతులు అప్లై చేసుకోవచ్చని అధికారులు పేర్కొంటున్నారు ఈ మేరకు రైతులు ఆధార్ కార్డు జాబు కార్డు భూమి సాగు పాసు పుస్తకం బ్యాంకు ఖాతా గ్రామపంచాయతీ తీర్మానం ద్వారా అర్జీ పెట్టుకోవచ్చని పొలాస పశువైద్య సబ్ సెంటర్ పరిధిలోని గ్రామాలలోని రైతులకు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ శుక్రవారం విజ్ఞప్తి చేశారు

బావుసాయిపేటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం.



.ప్రభాత వార్త కోనరావుపేట

మండలంలోని బావుసాయిపేట గ్రామంలో ప్రజల రాకపోకలకు, రవాణా సౌకర్యార్థం రూ.9 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా గారు మంగళవారం ప్రారంభించారు.ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతో సీఆర్ఆర్ నిధులతో ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారుఈ ప్రారంభ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మారుపాక సునీత, దువ్వల అక్షయ్, ఆరే సుజాత, ఊరడి రమేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి రాధిక, నేరెళ్ల దేవయ్య, బొడ్డు దేవయ్య, జంగం సంజీవ్, దినాకర్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ చిత్రలేఖన విజేతలకు బహుమతుల ప్రదానం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ (ఎఫ్‌పీఎస్‌టీ) ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల విజేతలకు శుక్రవారం బహుమతులు ప్రదానం చేశారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జిల్లా, మండల స్థాయిల్లో నిర్వహించిన ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి డీఈవో జె.విజయసాగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్లిష్టమైన వైజ్ఞానిక అంశాలను బొమ్మల రూపంలో సులభంగా అర్థం చేసుకునేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య, ఎంఈవో దూస రఘుపతి, కాంప్లెక్స్ హెచ్ఎం బైరి రవీందర్, ఎఫ్‌పీఎస్‌టీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంప లక్ష్మీనారాయణ, పి.అనిల్ కుమార్, ఎన్‌సీఎస్‌సీ సమన్వయకర్త ధర్పల్లి శ్రీనివాస్, జేవీవీ అధ్యక్షుడు ఘారం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు భూపాల్‌రెడ్డి, భూమేష్, వేణుగోపాల్, సదానందం, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే అలయన్స్ క్లబ్ లక్ష్యం

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండల కేంద్రములో అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 137తి కరీంనగర్ ఆధ్వర్యంలో అంతిమయాత్ర వాహనాన్ని శుక్రవారం ప్రారంభించారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,అలయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ తదితరులు వాహనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అలయన్స్ సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.గతంలో ఇదే సంస్థ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్ సేవలను ప్రారంభించామని గుర్తు చేశారు.పేద,అవసరంలో ఉన్న కుటుంబాలకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమన్నారు.డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ సంస్థ సుమారు 30 దేశాల్లో సేవా కార్యక్రమాలను విస్తరించిందని తెలిపారు.సమాజానికి ఉపయోగపడే మరిన్ని శాశ్వత సేవా ప్రాజెక్టులు చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ అంతగిరి సాహిత్య వినయ్ కుమార్,జిల్లా గవర్నర్ కొంజర్ల మహేశ్,జోనల్ చైర్మన్ అల్లాడి ఆనంద్ కుమార్,పుల్లాల శ్యామ్,కోలా అన్నారెడ్డి,ఈద కుమారస్వామి,గాలిపల్లి నాగేశ్వర్,అలయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రాణదాత..

ఆపదలో అండగా నిలిచే అసలు సిసలు ప్రజానేత డాక్టర్ సంజయ్ కుమార్!... వైద్య సహాయం కోసం క్షణాల్లో.. ఎల్ఓసీ అందజేత..

బీర్‌పూర్ ప్రభాత వార్త "పేదవాడి కన్నీరు తుడవడమే నా బాధ్యత" అని చేతల్లో నిరూపిస్తున్న నాయకుడు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. రోగంతో మృత్యువుతో పోరాడుతున్న ఓ పేదవాడికి ఆయన అందిన తీరు చూస్తే.. దేవుడు మనిషి రూపంలో వస్తారంటే ఇదేనేమో అనిపిస్తుంది. సాయం కోసం ఎవరైనా ఒక్కసారి ఎదురువస్తే చాలు, అర్ధరాత్రయినా, అపరాత్రయినా క్షణాల మీద స్పందించి అండగా నిలిచే ఆపద్బాంధవుడు ఆయన. నిత్యం పేద ప్రజల గుండె చప్పుడుగా, వారి ఆశాజ్యోతిగా మారుతున్న డాక్టర్ సంజయ్ కుమార్ మరోసారి తన విశాల హృదయాన్ని చాటుకున్నారు. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం రేకులపల్లి గ్రామానికి చెందిన పంజాల ప్రశాంత్ జీవితంలో చీకటి కమ్ముకున్న తరుణంలో, ఆ ఆశాజ్యోతి రూపంలో వెలుగులు నింపారాయన. గుండె జబ్బుతో బాధపడుతూ, ఖరీదైన వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణాలు గాల్లో దీపంలా మారిన ప్రశాంత్ దీనస్థితిని స్థానిక నాయకులు శ్రీనివాసరావు.. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. "ప్రాణం పోయే



స్థితిలో ఉన్న పేదవాడిని కాపాడుకోవాలి" అని ఆయన తక్షణం స్పందించారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించి, నిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర గుండె చికిత్స కోసం ఏకంగా రూ. 1,50,000 విలువైన ఎల్ఓసీ పత్రాన్ని ఇప్పించారు. జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రశాంత్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, స్వయంగా ఎల్ఓసీ పత్రాన్ని అందజేసి "నేనున్నాను, భయపడకండి" అని ధైర్యం చెప్పారు. కష్టాల్లో ఉన్నవారికి అర్ధరాత్రి వేళైనా సరే అండగా నిలిచే డాక్టర్ సంజయ్ కుమార్ లాంటి నాయకుడు దొరకడం జగిత్యాల ప్రజల అదృష్టమని కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కినపెల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పీఎం శ్రీ బీర్పూర్ పాఠశాలలో ఘనంగా జాతీయ బాలల దినోత్సవం..

ఉపాధ్యాయుల పాత్రలో అలరించిన విద్యార్థులు!

బీర్‌పూర్ ప్రభాత వార్త జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని పీ.ఎం.శ్రీ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలల దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్రస్థాయి హరిత మిత్ర అవార్డు గ్రహీత, ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. దేశ మొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సుదర్శన్ నెహ్రూ జీవిత చరిత్ర, పిల్లలంటే ఆయనకు ఉన్న ప్రేమ గురించి విద్యార్థులకు వివరించారు. **ఉపాధ్యాయుల పాత్రలో చిన్నారులు:** బాలల దినోత్సవ ప్రత్యేకతను చాటుతూ.. విద్యార్థులే స్వయంగా ఉపాధ్యాయుల పాత్ర పోషించి పాఠాలు బోధించారు. ఈ బోధనఅభ్యసన అనుభవాలు విద్యార్థుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయి. అనంతరం



విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయుల పాత్రలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. వేడుకల ముగింపులో విద్యార్థులందరికీ అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ సముద్రాల శీలత, ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, షేక్ రజియా, కందుకూరి లలిత అమ్మ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

గర్భస్థ శిశు లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త: గర్భస్థ శిశు లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను బుధవారం జిల్లా ఉప వైద్యాధికారి, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పి సి పి ఎన్ డి టి యాక్ట్ 1994) ప్రకారం గర్భస్థ శిశువు ఆడ లేదా మగ అని నిర్ధారించి వెల్లడించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్లలో వినియోగిస్తున్న అల్ట్రాసౌండ్ యంత్రాలు, వైద్యుల అర్హత ధ్రువీకరణ పత్రాలు సంబంధిత అధికారులు మంజూరు చేసిన అనుమతులు, దరఖాస్తుల ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ప్రతి నెల 5వ తేదీలోపు ఫారంఎఫ్ వివరాలను సంబంధిత పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన ఫారంఎఫ్ వివరాలు, ఆఫ్‌లైన్ రికార్డుల్లోని వివరాలు ఒకే విధంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా స్కానింగ్ సెంటర్లలో



పేషెంట్లకు స్పష్టంగా కనిపించే విధంగా ఇక్కడ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చేయబడదు. లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయి" అనే హెచ్చరిక బోర్డులు, ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. చట్ట నిబంధనలను ఉల్లంఘించి గర్భస్థ శిశు లింగ నిర్ధారణకు పాల్పడిన వారిపై జరిమానాతో పాటు చట్టప్రకారం జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. లింగ నిర్ధారణను ప్రోత్సహించే వ్యక్తులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, నిబంధనలు ఉల్లంఘించిన వైద్యుల వైద్య రిజిస్ట్రేషన్ రద్దుకు సైతం చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించిన సందర్భాల్లో సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి, చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని డాక్టర్ జైపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఇన్‌చార్జి డెమో ఏనుగంటి రాజేశం, జూనియర్ అసిస్టెంట్ వి. సాగర్ పాల్గొన్నారు.

నిర్మాణరంగంలో ఉద్యోగ అవకాశాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ ప్రభుత్వ పరిధిలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని నిర్మాణ రంగంలో ఉద్యోగాల భర్తీకి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఎనరోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి బి.సత్యమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవ్ ద్వారా సాధారణ సహాయకులు, షట్టరింగ్ వడ్రంగులు, స్టీల్ ఫిక్సర్లు, మేస్త్రీ విభాగాలలో నియామకాలు చేపట్టనున్నారు. సాధారణ సహాయకులకు నెలకు 1,050 దిర్హామ్‌లు వేతనంతో పాటు ఎలాంటి నైపుణ్య పరీక్ష ఉండదని, మిగిలిన సాంకేతిక విభాగాల వారికి నెలకు 1,350 దిర్హామ్‌లు వేతనంతో పాటు నిబంధనల ప్రకారం అదనపు బోనస్ అందజేయబడుతుందని పేర్కొన్నారు. 22 నుండి 42 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని, రెండేళ్ల కాలపరిమితితో కూడిన ఈ ఒప్పందంలో భాగంగా ఎంపికైన వారికి కంపెనీ తరపున ఉచిత విమాన టికెట్, వసతి, రోజుకు మూడు పూటల భోజనం, రవాణా సౌకర్యం కల్పించబడుతుందని వివరించారు. ఆసక్తి గల నిరుద్యోగ యువత ఈ నెల 16వ తేదీన జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని రెండవ అంతస్తు, రూమ్ నెంబర్ 217లో గల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో నిర్వహించబడే ఎనరోల్మెంట్ కార్యక్రమానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.





47 కేసుల్లో సీజ్ చేసిన రూ.9.50 లక్షల విలువైన గంజాయి దహనం

గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 47 కేసులకు సంబంధించి నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న సుమారు 19 కిలోల గంజాయిని జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినరేషన్ (దహనం) ప్రక్రియ ద్వారా దహనం చేసిన గంజాయి విలువ సుమారు రూ.9.50 లక్షలు ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, తెలిపారు. ఎన్‌డీపీఎస్ (ఎన్ డి పి ఎస్) చట్టంలోని నిబంధనల ప్రకారం, పర్యావరణ కాలుష్య నియంత్రణ మార్గదర్శకాలను పాటిస్తూ ఈ గంజాయిని దహనం చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్‌గా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, వ్యవహరించగా, కమిటీ సభ్యులుగా అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. కొందరు అక్రమ సంపాదనే లక్ష్యంగా గంజాయి సాగు, విక్రయాలు, రవాణాకు పాల్పడుతూ పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారుస్తున్నారని అన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేసినా, విక్రయించినా, నిబంధనలకు విరుద్ధంగా కలిగి ఉన్నా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, రవికుమార్, పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

స్కానింగ్ కేంద్రాలపై అధికారుల ఆకస్మిక తనిఖీలు

లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలుడాక్టర్ ఎం.జైపాల్ రెడి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త : గర్భస్థ పిండ లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఉప వైద్యాధికారి, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన జగిత్యాల పట్టణంలోని పలు స్కానింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలలో వినియోగిస్తున్న అల్ట్రాసౌండ్ యంత్రాలు, వైద్యుల అర్హత ధ్రువీకరణ పత్రాలు, అనుమతులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పీసీపీఎన్‌డీటీ యాక్ట్1994 ప్రకారం గర్భస్థ శిశువు ఆడ లేదా మగ అని నిర్ధారించి వెల్లడించడం తీవ్రమైన నేరమన్నారు. ప్రతి నెల 5వ తేదీలోపు ఫారంఎఫ్ వివరాలను సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తప్పనిసరిగా సమర్పించాలని, ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ రికార్డులలో వివరాలు ఒకే విధంగా ఉండేలా చూసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. స్కానింగ్ కేంద్రాలలో రోగులకు స్పష్టంగా కనిపించేలా లింగ నిర్ధారణ చేయబడదనే హెచ్చరిక బోర్డులు, ప్లెక్సీలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి లింగ నిర్ధారణకు పాల్పడినా, అందుకు ప్రోత్సహించినా జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తామని, సంబంధిత వైద్యుల రిజిస్ట్రేషన్ రద్దు చేసేందుకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. తనిఖీల్లో లోపాలు గుర్తించిన కేంద్రాలకు నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డెమో ఏనుగంటి రాజేశం, జూనియర్ అసిస్టెంట్ వి. సాగర్ పాల్గొన్నారు.





నేర నియంత్రణ, శాంతి భద్రత పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి : ఎస్పీ అశోక్ కుమార్

రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి

విధుల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి రివార్డులు, ప్రశంసా పత్రాలు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే, జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాల పరిస్థితి, వాటి దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, చార్జ్‌షీట్లు, నేర నియంత్రణ చర్యలు, శాంతిభద్రతల నిర్వహణ, సైబర్ నేరాలు, మహిళలు, చిన్నారుల భద్రత, తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో నేరాల నియంత్రణ, విచారణా వ్యవస్థను వేగవంతం చేయడం, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించడం ,ప్రతి కేసు విచారణ నాణ్యతతో పాటు సాక్ష్యాధారాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సి సి టి ఎన్ ఎస్ అప్‌డేషన్, ఈసాక్ష్య, ఐ ఆర్ ఎ డి అప్లికేషన్ల వినియోగం, వాటి అప్‌డేషన్‌పై సమీక్షించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పోలీస్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు .పెండింగ్ కేసులను ప్రాధాన్యతగా తీసుకొని కోర్టుల్లో కన్వెన్షన్ రేట్ పెంచేలా కృషి చేయాలి అన్నారు. మహిళా భద్రత, మత్తుపదార్థాల నివారణ , చోరీలు వంటి అంశాలపై క్షుణ్ణంగా విశ్లేషించారు. ప్రతి స్టేషన్‌లో విజబుల్ పోలీసింగ్ పెంచాలని, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పి నమ్మకం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల్లో అవగాహన కల్పించడంలో సైబర్ టీములు చురుకుగా పనిచేయాలని సూచించారు.నేర నియంత్రణలో భాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో భాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. నాన్ బెయిలబుల్ వారెంట్లను ఒక్కొక్కటిగా పరిశీలించి, వాటి అమలుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రాహత్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ పథకం అమలులో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విధుల్లో ప్రతిభ కనబరుస్తూ, ఫంక్షనల్ వర్టికల్స్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న సిబ్బందిని, నేరస్తులకు శిక్ష పడేలా కేసుల్లో సమర్థవంతమైన దర్యాప్తు చేసి కోర్టుల్లో నేర నిర్ధారణకు కృషి చేస్తున్న పోలీసు సిబ్బందిని గుర్తించి రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈసమావేశంలో అదనపు ఎస్పి చేతన్ నితిన్ ఐపిఎస్ గారు ,డిఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు,రవి కుమార్,ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, రామ్ నరషీమహా రెడ్డి, సుధాకర్,సురేష్ బాబు, శ్రీనివాస్, తిరుపతి, కరుణాకర్, రాజ్ కుమార్, వేణు, సైదులు,ఎస్.ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పఠనాసక్తిని పెంపొందించడమే లక్ష్యం

విద్యార్థుల మేధో వికాసంలో గ్రంథాలయాలదే కీలక పాత్ర

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని జగిత్యాలలోని ఎస్.కె.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం, గ్రంథాలయాల ప్రాముఖ్యతను చాటిచెప్పడం, విజ్ఞానాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్రను వివరించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డా. పి. రాజు మాట్లాడుతూ భారత గ్రంథాలయ శాస్త్ర పితామహుడిగా పేరుగాంచిన డా. ఎస్.ఆర్. రంగనాథన్ సేవలను కొనియాడారు. దేశంలో గ్రంథాలయ వ్యవస్థ అభివృద్ధికి, గ్రంథాలయ శాస్త్రానికి పునాదులు వేసిన మహనీయుడిగా ఆయనను పేర్కొన్నారు. గ్రంథాలయాల అభివృద్ధి, విజ్ఞాన వ్యాప్తికి డా. రంగనాథన్ చేసిన అమూల్యమైన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థుల విద్యా, మేధో వికాసంలో అవి కీలక పాత్ర పోషిస్తాయని డా. రాజు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ కొంత సమయం పుస్తక పఠనానికి కేటాయించాలని, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న వివిధ విజ్ఞాన వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పఠన అలవాటును జీవితాంతం కొనసాగించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాల గ్రంథాలయాధికారి కె. సురేందర్ మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు విద్యా, విజ్ఞాన, సృజనాత్మక, మేధో వికాసానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయన్నారు.

చెరువుల పరిరక్షణే ధ్యేయంగా..

భావితరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపట్టాలి : జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త; జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువులో మురుగునీరు కలవకుండా శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, చెరువు పరిరక్షణ మరియు పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం అమృత్ 2.0 పథకం కింద చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించి జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ గారు, మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ తో కలిసి చింతకుంట చెరువు, గ్రేవ్‌యార్డ్ మరియు పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు మీడియాతో మాట్లాడుతూ..చెరువుల పరిరక్షణకు ముఖ్యమంత్రి గారి చొరవతో అమృత్ 2.0 పథకం కింద జగిత్యాల పట్టణంలోని మొతె చెరువు, చింతకుంట చెరువు, రాయికల్ పెద్ద చెరువు అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, చెరువుల సహజ స్వరూపాన్ని కాపాడుతూ భావితరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపట్టడమే లక్ష్యమని పేర్కొన్నారు.గతంలో మున్సిపాలిటీలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న సీనియర్ నాయకులు, వారి కుటుంబ సభ్యులు పట్టణ అభివృద్ధి మరియు చెరువుల పరిరక్షణపై తగిన శ్రద్ధ చూపలేదని విమర్శించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డ్రైనేజీలపై నిర్మాణాలు, అక్రమ నిర్మాణాలు, చెరువుల బఫర్ జోన్ పరిధిలో ఇళ్లు, వ్యాపారాలు ఏర్పడ్డాయని, వీటి ప్రభావంతో నేడు చెరువులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని అన్నారు. గతంలో జరిగిన అక్రమ నిర్మాణాలపై సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. హైడ్రా తరహాలో జగిత్యాలలో కూడా చెరువులు, నాలాలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని గతంలో ఆ పెద్దమనిషి సూచించారని గుర్తుచేస్తూ, చెరువుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. బఫర్ జోన్ పరిధిలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా అధికారులు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, లే అవుట్ నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టేలా చూడాలని సూచించారు. ఈ విషయంలో ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు.గతంలో నగరబాట కార్యక్రమం కింద నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ, అవి ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా లేవని అన్నారు. ఎల్.ఎల్. గార్డెన్స్ నుంచి ధన్వంతరి ఆలయం వరకు 21 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించగా, కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ నానా యాగీ చేసి పనులను నిలిపివేశారని, తద్వారా పట్టణ అభివృద్ధికి ఆటంకం కలిగించారని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టించడం కాకుండా, పట్టణ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం వాటా 67 శాతం కేంద్ర ప్రభుత్వ వాటా 33 శాతం ఉందని, అయితే జీఎస్టీ రూపంలో 18 శాతం తిరిగి కేంద్రానికి వెళ్తుందని పేర్కొంటూ, కేంద్ర ప్రభుత్వ వైఖరి విత్తు వేసి పొత్తు కలిసినట్లు ఉందని వ్యాఖ్యానించారు.చింతకుంట చెరువు కేవలం చుట్టుపక్కల వార్డుల ప్రజలకే పరిమితమైనది కాదు.. యావత్ జగిత్యాల పట్టణ ప్రజలకు ఉపయోగపడే ముఖ్యమైన నీటి వనరు, ఆహ్లాదకరమైన ప్రదేశం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇప్పటికే చింతకుంట చెరువు మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చెంది, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పార్కులు, వినాయక నిమజ్జనం, బతుకమ్మ వేడుకలకు సంబంధించిన సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అయితే చెరువులోకి మురుగునీరు చేరడం ప్రధాన సమస్యగా ఉందని, మురుగునీరు చెరువులో కలవకుండా శాశ్వత పరిష్కారం చూపేలా అమృత్ 2.0 పథకం కింద సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు.మురుగునీటిని చెరువులోకి చేరకుండా మళ్లించడం, నీటి కాలుష్యాన్ని నివారించడం, చెరువు నీటి నాణ్యతను కాపాడటం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ పనులు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ప్రజలకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిరక్షిస్తూ, చెరువును మరింత పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.చెరువుల పరిరక్షణ అనేది కేవలం ఒక అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాదని, భూగర్భ జలాల పెంపునకు, పర్యావరణ సమతుల్యతకు, గంగపుత్రుల జీవనోపాధికి ఎంతో కీలకమని అన్నారు. చెరువుల అభివృద్ధి వల్ల పట్టణ ప్రజలందరికీ ప్రయోజనం చేకూరుతుందని, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.ప్రజల పన్నుల రూపంలో సమకూరిన నిధులను సద్వినియోగం చేస్తూ, చేపట్టే ప్రతి అభివృద్ధి పని నాణ్యతా ప్రమాణాలతో, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించేలా ఉండాలని అధికారులకు సూచించారు. చెరువుల పరిరక్షణలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని, భావితరాలకు సురక్షితమైన నీటి వనరులను అందించడం మనందరి బాధ్యతని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, ఈఈ ఖాన్, డీఈ వరుణ్, ఎమ్మార్వో రామ్మోహన్, టీపీఓ శ్రీనివాస్, కౌన్సిలర్లు బొల్లారపు స్వప్న, రజియొద్దీన్, అయూబ్ ఖాన్, బదుగు పద్మ రాజేందర్, దుమాల రాజ్ కుమార్, కూతురు రాజేష్, పిట్ట ధర్మరాజు, జంబర్తి గంగలక్ష్మి రాజ్ కుమార్ తదితర కౌన్సిలర్లు, పట్టణ ముఖ్య నాయకులు, వార్డు నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలే ధ్యేయం..

కొల్వాయి అక్షర పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్య అంటే కేవలం పుస్తకాల్లోని పాఠాలను నేర్చుకోవడమే కాదు.. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, సమాజానికి మార్గదర్శకులుగా ఎదగడం కూడా! ఈ లక్ష్యంతో విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీస్తూ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించడంలో కొల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోంది. చదువుతో పాటు జీవితానికి అవసరమైన నైపుణ్యాలను అలవర్చే వినూత్న కార్యక్రమాలతో విద్యారంగంలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటోంది.దీనికి నిదర్శనంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తరగతి గదుల్లోకి ప్రవేశించి, తామే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బ్లాక్‌బోర్డుపై రాస్తూ, ప్రశ్నలు అడుగుతూ, ఉపాధ్యాయుల బాధ్యతలను ఎంతో ఉత్సాహంగా నిర్వర్తించారు. చిన్నారుల్లోని ప్రతిభ, చొరవ, ఆత్మవిశ్వాసం ఈ కార్యక్రమం ద్వారా ప్రతిబింబించాయి. ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో బిడియం, భయం తొలగించి స్వయంగా ఆలోచించే శక్తిని, ఇతరుల ముందు మాట్లాడే నైపుణ్యాన్ని, బాధ్యతాయుతంగా వ్యవహరించే లక్షణాలను పెంపొందించవచ్చని పాఠశాల యాజమాన్యం భావిస్తోంది. పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా ఆచరణాత్మక విద్యకు ప్రాధాన్యతని స్తూ చిన్న వయసు నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చడం అక్షర పాఠశాల ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెం ట్ పైడి మారుతి మాట్లాడుతూ.. బాలలే దేశ భవిష్యత్తు అని, ప్రతి చిన్నారిలోనూ అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని అన్నారు. విద్యార్థులు కేవలం మార్కుల సాధనకే పరిమితం కాకుండా సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత కలిగిన ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నదే తమ పాఠశాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి, ప్రధానోపా ధ్యాయులు నిరంజన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

